PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జమీన్‌రైతు

సంపుటి : 76 సంచిక :38 23.9.2005 శుక్రవారం 16పేజీలు విడిప్రతి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA HOTEL


23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

కార్పొరేషన్ కన్యకు "పసుపు" పారాణి

నెల్లూరు కార్పొరేషన్‌లో డివిజన్లు లేదా వార్డుల సంఖ్య 50; నెల్లూరు, రాపూరు, సర్వేపల్లి ఎమ్మెల్యేలు; నెల్లూరు ఎమ్పీ పనబాక లక్ష్మి కార్పొరేషన్‌లో సభ్యులు. అంటే ఏ పార్టీ మేయర్ పదవి దక్కించుకోవాలన్నా మొత్తం 54 సంఖ్యలో సగం కంటే ఎక్కువ - 28 మంది కావాలి. సిపిఎం రాజ్యసభ సభ్యుడు మధు కూడా నెల్లూరులో తన పేరు నమోదు చేసుకున్నాడని విన్పడుతున్నది. అదే నిజమైతే 29 మంది అవసరం. కాంగ్రెస్‌కు ఇప్పటికే ఒక స్థానం ఏకగ్రీవంగా దక్కి వుంది. ఈ ఎమ్మెల్యేలు, ఎమ్పీలు ఐదుగురు వున్నారు. అంటే కాంగ్రెస్, సిపిఎం కూటమికి 23 స్థానాలలో గెలుపు దక్కితే చాలు - మేయర్ పదవి వశం అయిపోతుంది. అదే తెలుగుదేశం పార్టీకి మాత్రం మొత్తం 29 మందీ కావాలి. ఈ లెక్క చూసి చాలా మంది చివరికొచ్చే సరికి ఏదో ఒక రకంగా కాంగ్రెస్ పార్టీయే ఈ పదవి కైవసం చేసుకుంటుంది అని భావిస్తున్నారు. కానీ అదంత సులభం కాదు.

> **మూడు డివిజన్లలో ఎమ్మెల్యేనే స్వతంత్ర అభ్యర్థులను నిలిపాడు; మరొక ఏడెనిమిది డివిజన్లలో రెబల్స్ పోటీకి దిగారు; సిపిఎం కిచ్చిన వాటిలోఎనిమిది స్థానాలు చేజారినట్లు లెక్క. ఇక కాంగ్రెస్‌కు అవకాశం ఎక్కడుంది?**

గత ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకున్న స్థానాలు కేవలం 16 మాత్రమే. సిపిఎంతో కలిపినా వారి సంఖ్య 21కి దాటదు. ఒకరకంగా చెప్పాలంటే ఇప్పటి కంటే అప్పుడే కాంగ్రెస్ పరిస్థితి చాలా మెరుగ్గా వుంది. ఈసారి రాష్ట్ర స్థాయిలో పెల్లుబుకుతున్న ప్రభుత్వ వ్యతిరేకత, బిసి వర్గాలలో వస్తున్న మార్పు, ముస్లింలలో అధికభాగం మళ్లీ తెలుగుదేశం వైపుకు వెళ్లిపోతున్న సూచనలు వంటి రాష్ట్ర స్థాయి కారణాలతో పాటుగా; స్థానికంగా కూడా కాంగ్రెస్ పలు చిక్కు సమస్యలు ఎదుర్కొంటున్నది. వాటిలో మొదటిది ఎమ్మెల్యే వివేకానందరెడ్డి పట్ల ప్రజలలో అసంతృప్తి. అహంకార పూరితమైన ఆయన ప్రవర్తన, వెకిలి చేష్టలను జనం ఏవగించుకుంటున్నారు. ఓటర్ల జాబితాలో, వార్డుల పునర్విభజనలో, రిజర్వేషన్లలో ఎమ్మెల్యే బృందం జరిపిన అవకతవకలు, అరాచక ప్రవర్తన పట్ల ప్రజలలో తీవ్రమైన ఆగ్రహం పెల్లుబుకుతున్నది. సామాన్య జనం ఓటును చాలా పదిలంగా చూసుకుంటారు. దాన్ని తాకితే తమ హక్కును చెదరగొట్టినట్లు, తమ ఆస్తిని ఎవరో లాక్కొన్నట్లు బాధ పడతారు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి హ్రస్వ దృష్టితో, సంకుచిత మనస్తత్వంతో ఓటర్ల జాబితాను మొత్తం తీన్మారు చేసి పారేశాడు. రేపు పోలింగ్ బూతులకు వెళ్లే ఎవరికి ఓటు వుంటుందో, ఎవరికి వుండదో తెలియని అయోమయ పరిస్థితి. ఇది కాంగ్రెస్ అవకాశాలను మరింతగా నాశనం చేస్తున్నది.



తన నెత్తిన తానే మట్టి చల్లుకుంటున్న వివేక

పులి తన పిల్లలను తానే తిన్నట్లు, వివేకానందరెడ్డి ఒకటికి మూడు డివిజన్లలో తన అభ్యర్థుల మీద తానే బలమైన స్వతంత్ర అభ్యర్థులను పోటీకి నిలబెట్టాడు. 39 డివిజన్‌లో జరీనా సుల్తానా, 44 డివిజన్‌లో మార్కెట్ నాగేశ్వరరావు, 45 డివిజన్‌లో పడవల సుధాకర్‌లు ముగ్గురూ వివేకా నిలిపిన స్వతంత్ర అభ్యర్థులే. వారి మీద తనకు ఇష్టం వున్నప్పుడు ఆయా స్థానాలలో వారికే టిక్కెట్లు ఇచ్చి వుంటే ఏ

తరువాయి 14వ పేజీలో

మా అంచనా ఇదీ

కాంగ్రెస్ ఖాయం	:	8
కాంగ్రెస్ అవకాశం	:	6
దేశం ఖాయం	:	19
దేశం అవకాశం	:	7
సిపిఎం ఖాయం	:	4
సిపిఎం అవకాశం	:	1
బిజెపి	:	1
స్వతంత్రులు	:	4

మల్లిని గెలిపిద్దాం


స్వర్గీయ ఎన్టీరామారావు


శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు


శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


నూనె మల్లికార్జున యాదవ్
34వ డివిజన్
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

రాజకీయాల్లో ఆణిముత్యం
నీతి నిజాయితీలకు నిలువుటద్దం
ప్రజా సేవలో తరించాలన్న తత్వం గల
శ్రీ నూనె మల్లికార్జున యాదవ్ గారిని
నెల్లూరు కార్పొరేషన్ 34 డివిజన్ ప్రజాప్రతినిధిగా గెలిపిద్దాం. మంచి మనిషికి పట్టాభిషేకం చేద్దాం.

పోలింగ్ తేది: 24.09.2005

34వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

ఇదే మన ఎన్నికల గుర్తు

Space Donated By D.Venkata Subbaiah

ప్రజా సేవే గొప్పని చాటి చెప్పండి - సంపత్‌రాజును గెలిపించండి!


స్వర్గీయ ఎన్టీరామారావు


శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు


శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి


శ్రీ టి.రమేష్‌రెడ్డి


ఒట్టూరు సంపత్‌రాజు,
18వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

డివిజన్ ప్రజలకు సాయపడడం కోసం
ముందుకొచ్చిన నవతరం ప్రతినిధి
సేవాతత్పరత నిండుగా గలవాడు
అందరికీ ప్రీతిపాత్రుడు
మనందరికీ స్నేహపాత్రుడు
శ్రీ ఒట్టూరు సంపత్‌రాజు గారికి
అఖండ విజయాన్ని చేకూర్చుదాం -
నవశకానికి నాంది పలుకుదాం.

ఇదే మన ఎన్నికల గుర్తు

పోలింగ్ తేది: 24.09.2005

18వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల వారీగా అభ్యర్థుల పరిచయం, పార్టీల స్థితిగతులను గత వారం చాలా విపులంగా ఇచ్చాము. ఈ వారం రోజులలో ఆ వివరణకు పెద్దగా మార్పులు కన్పడడం లేదు. స్థూలంగా తెలుగుదేశం పార్టీ పరిస్థితి మెరుగు పడడం ఒక్కటే చెప్పుకోదగిన మార్పు. విహంగ వీక్షణం వలె పరిస్థితిని పరిశీలిస్తే – కాంగ్రెస్ అభ్యర్థులు నికరంగా గెలుస్తారు అని చెప్పగల్గిన స్థానాల సంఖ్య 8కి మించడం లేదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు దాదాపు 19 చోట్ల గెలుపు అంచులో వున్నారు. సిపిఎంకు ఆ అవకాశం నాలుగు చోట్ల మాత్రమే కన్పిస్తున్నది. బిజెపి ఒకే ఒక దగ్గర విజయానికి చేరువలో వుంది. తతిమా 18 స్థానాలలో పోటీ తీవ్రంగా వుంది. వాటిలో నాలుగు స్థానాలు స్వతంత్రుల వైపు మొగ్గు చూపే సూచనలున్నాయి.

నికరం ఎనిమిదే?

కాంగ్రెస్‌కు గెలుపు ఖాయం అని చెప్పగల్గినవి – 16, 32, 34, 35, 36, 38, 40, 41 డివిజన్లు మాత్రమే. 16 డివిజన్ ఆకుతోట హరిజనవాడ ప్రాంతం. మొదటి నుంచి ఊటుకూరు కుటుంబీకుల స్థావరం. స్వర్గీయ ఎర్రయ్య ఇక్కడ ముప్పయ్యేళ్లకు పైగా సర్పంచ్. 1981 నుంచి మునిసిపాలిటీలో ఊటుకూరు లక్ష్మయ్య కౌన్సిలరు. ఒక హత్య కేసులో శిక్షపడి ఇప్పుడు లక్ష్మయ్య జైలులో వున్నాడు. దానితో ఊటుకూరు కేశవరావును నిలబెట్టింది కాంగ్రెస్. ఆయనకు పోటీ పాముల రమణయ్యది. ఊటుకూరు కుటుంబాన్ని అధిగమించాలన్నది రమణయ్య జీవితకాలపు కోరిక. ఈసారి కూడా అది తీరే సూచన కన్పించడం లేదు. 32 డివిజన్‌లో స్థానికుడు దొరకక అల్లూరు నుంచి దిగుమతి చేసి, మదనమోహన్ రెడ్డిని నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ. ఆయన సంపన్నుడు; డబ్బు వెదజల్లుతున్నాడు. తెలుగుదేశం అభ్యర్థి చమర్తి రవికుమార్ కూడా గట్టివాడే. కానీ కాంగ్రెస్ పరుగు అందుకోలేక పోతున్నాడు. ఈ డివిజన్‌కు పాతకాపు అయిన కెవి రాఘవరెడ్డిపై ఆధారపడి వుంటుంది ఫలితం. రాఘవరెడ్డి కొంచెం గట్టిగా నిలబడి, రవికుమార్‌కు చేయూత అందిస్తే పోటీ క్లిష్టం అవుతుంది. లేకుంటే సులువుగా కాంగ్రెస్ పరం అవుతుంది.

ఓటమి వూహే దుర్భరం

34 డివిజన్... ఏ పదవీ లేకున్నా పదవులున్న వారందరికంటే కాంగ్రెస్‌లో కీలక వ్యక్తిగా తనను తాను గుర్తింపజేసుకునే రాజకీయ చతురుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా పోరాడుతున్న డివిజన్. అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు పేరుకు మాత్రమే. గెలుపు ఓటములు శ్రీధర్‌రెడ్డికే చెందుతాయి. ఈ ఒక్క డివిజన్ టిక్కెట్ కోసం చాలా మందితో రాజీ పడ్డాడు; ముఖ్యమంత్రి స్థాయి నుంచి సిఫార్సు చీటీ తెచ్చుకున్నాడు; ఆనం, ఆదాల, పనబాక లకు శుశ్రూష చేశాడు. అంత కష్టపడిన స్థానాన్ని కోల్పోవడం అన్న ఊహ కూడా భరించలేక పోతున్నాడు. అయితే టిక్కెటిప్పిస్తానని చెప్పి వచ్చి, ఆఖరులో ఆదాల ప్రభాకరరెడ్డి నట్టేట ముంచడంతో చివరి నిమిషంలో కాంగ్రెస్‌ను వదలి తెలుగు తీర్థం పుచ్చుకున్న నూనె మల్లికార్జున యాదవ్, శ్రీధర్‌రెడ్డికి చమటలు పట్టిస్తున్నాడు. కొంతమేరకు కాంగ్రెస్‌కు మొగ్గు వున్నప్పటికీ, గెలుపు అంత సులభం కాబోదిక్కడ.

సురేష్‌కు సునాయాసం – చాట్లకు ఆయాసం!

35 డివిజన్ ఫత్తేఖాన్‌పేట ప్రాంతం; పాత కౌన్సిలర్ పిండి సురేష్‌కు నల్లేరు మీద బండి నడకగా వుంది. స్థానికంగా బలీయమైన బలిజ కులస్థులందరూ పార్టీలకతీతంగా సురేష్‌కు సహకరిస్తున్నారు. తెలుగుదేశం అభ్యర్థి చెంగల్పట్టు శేఖర్‌కు ఆయాసం మాత్రమే మిగులుతున్నది. 36 డివిజన్ – మూలాపేట ప్రాంతం; చాట్ల నరసింహారావు కాంగ్రెస్ అభ్యర్థి. ఉగ్గుపాలతోనే రాజకీయ జిత్తులు పుణికి పుచ్చుకున్న చాట్ల ఎంతో జాగ్రత్తగా తనకు అనుకూలంగా మలుచుకున్నాడు ఈ డివిజన్‌ను. తెలుగుదేశం అభ్యర్థి మెట్టు సురేష్ చేయగలిగింది పెద్దగా ఏమీ లేదు. అయితే మాజీ మునిసిపల్ రెవెన్యూ అధికారి హుమయూన్ స్వతంత్రుడిగా పోటీ చేసి చాట్లకు చీకాకు కల్పిస్తున్నాడు. ఆయన తెచ్చుకునే ప్రతి ఓటు కూడా కాంగ్రెస్‌దే. ఈ అడ్డంకి లేకుంటే ఈ పాటికి చాట్ల ప్రచారం కూడా మానేసి వుండి వుండవచ్చు. 38 డివిజన్ చాకలివీధి నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు విస్తరించి వుంది. పాత కౌన్సిలర్ పులిమి శైలజ కాంగ్రెస్ అభ్యర్థి. కాలం కలిసి కాంగ్రెస్‌కు అవకాశం దక్కితే మేయర్ కాదగిన మహిళ. ఆమెకు డివిజన్ మొత్తం కొద్దినపిండి. తెలుగుదేశం నుంచి పాత కౌన్సిలర్ పిచ్చిరెడ్డి కుమార్తె పి.మంజుల పోటీ చేస్తున్నారు. ఆర్థిక బలహీనత వారి కాళ్లకు బంధాలు వేస్తున్నది. బిజెపి తరపున కరణం భాస్కర్ భూమ్యాకాశాలు కదిలించి మరీ తన సతీమణి సుభాషిణిని గెలిపించాలని తంటాలు పడుతున్నాడు. కానీ కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు తెలుగుదేశం, బిజెపిల మధ్య చీలి పోవడం కాంగ్రెస్‌కు మేలు చేస్తున్నది.

కొండను ఢీకొనలేని పొట్టేలు

40 డివిజన్ మందపాల వీధి ప్రాంతం. తన జీవిత కాలమంతా మునిసిపల్ రాజకీయాలలోనే మునిగి తేలిన స్వర్గీయ పుట్టా బలరామరెడ్డి కుమారుడు రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి. ఆయనకు పోటీగా ఎవరూ దొరకక, బంగారు పని చేసుకునే ఆచారిని ఒప్పించి నిలబెట్టింది తెలుగుదేశం పార్టీ. పోటీ నామకార్థం. గెలుపు కాంగ్రెస్‌దే. 41 డివిజన్‌లో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి సోదరుడు జయకుమారరెడ్డి కాంగ్రెస్ పక్షంగా రంగంలో దిగాడు. గత ఎన్నికలలో ఓడిపోవడంతో ఈసారి జాగ్రత్త పడి, తమ స్వంత డివిజన్‌నే ఎందుకున్నాడు. ఆయనకు పోటీ పెట్టడానికి తెలుగుదేశం పార్టీ చాలా ఇబ్బంది పడింది. పడవల కృష్ణమూర్తి అనే చిరు వ్యాపారిని రంగంలోకి దింపింది. కొండ వంటి ఆనం కుటుంబాన్ని ఢీకొనడం ఈ పార్టీలకు ఎట్లా వీలౌతుంది పాపం?

ఆదాల ముచ్చట తీరేనా?

మరో నాలుగైదు డివిజన్‌లలో కాంగ్రెస్ మంచి పోటీ ఇస్తున్నది. ఈ జాబితాలో 6, 9, 13, 14, 27 డివిజన్‌లున్నాయి. వాటిలో ముఖ్యమైనది – 13 డివిజన్. ఆదాల ప్రభాకరరెడ్డి గారు ఎంతో ముచ్చటపడి తనకు కేటాయింప జేసుకున్న డివిజన్ ఇది. బెంగుళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారి భాజావలి అభ్యర్థి. సిపిఎంకు బలమున్న స్థానం. వారి సహకారం బాగానే దొరుకుతున్నది. అయితే కాంగ్రెస్‌కు సంబంధించిన స్థానికులెవరూ భాజావలికి కలిసి రావడం లేదు. తెలుగుదేశం అభ్యర్థి లలిత్‌రామ్ సౌమ్యుడు; విద్యావంతుడు; పూర్తిగా మధ్యతరగతీయుల నివాస ప్రాంతం కావడంతో వారి ఆసక్తి లలిత్‌రామ్ మీదనే పడుతున్నది. తెలుగుదేశం తిరుగుబాటు అభ్యర్థి సుభాన్ కొంత చీకాకు సృష్టిస్తున్నాడు. ఆ తిరుగుబాటు లేకుంటే సులువుగా తెలుగుదేశం వశమయ్యేది. ఇప్పుడు పోటీ తీవ్రంగా వుంది. ఎవరు గెలిచినా తేడా చాలా కొంచెంగా వుంటుంది. 6డివిజన్‌లో పోటీ తీవ్రం అంటే వైటి నాయుడు మామీద గయ్యిమని లేస్తాడేమో. కానీ అక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ధనుంజయరావు తెలుగుదేశం కిన్నెర ప్రసాద్‌కు చుక్కలు చూపిస్తున్నాడు. గత ఎన్నికలో కిన్నెర ప్రసాద్ సులువుగా గెలుచుకున్న డివిజన్ ఇది. ఈసారి ఇద్దరి మధ్య వుద్రిక్తతలు, కొట్లాటలతో కూడిన పోటీ జరుగుతున్నది. సాంప్రదాయకంగా వైటి పలుకుబడి కల్గిన ప్రాంతం కాబట్టి తెలుగుదేశం గెలవాలి; ధనుంజయరావు డబ్బు పని చేస్తే కాంగ్రెస్ వశం అవుతుంది.

కమ్మ ఓట్ల కోసం డ్రామా


9 డివిజన్‌లో రామచంద్రయ్య

తరువ ఐవ పేజీలో

దేశం రోజు రోజుకూ మెరుగౌతూంది

అంచనా వంచన కాబోదు

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో తెలుగుదేశం ప్రభంజనం వీస్తున్నదని గత వారం 'జమీన్‌రైతు'లో ఇచ్చిన అంచనా రాజకీయ వర్గాలలో సంచలనం సృష్టించింది. సాధారణంగా 'జమీన్‌రైతు' ఎన్నికల జోస్యాలు తుచ తప్పకుండా జరిగిపోతుంటాయి. ఆ నమ్మకం పాఠకులలోనే కాదు, చాలా మంది రాజకీయవాదులలో కూడా వుంది. అయితే ఈసారి ఇటువంటి వారందరూ ఈ అంచనా విని పెదవి విరుస్తున్నారు; సందేహాలు వ్యక్తం చేస్తున్నారు; తప్పు అవుతుందేమోనన్న అనుమానం వెలిబుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వుధృతి, తెలుగుదేశం నీరసం చూస్తున్నందువల్ల కలుగుతున్న అభిప్రాయాలివి. ఇంతమంది ఇన్ని రకాలుగా మా అంచనా మీద వ్యాఖ్యలు చేస్తుంటే బహుశా మేమేదైనా తప్పు చేశామేమో, ఎక్కడో పొరబడ్డామేమోనన్న అనుమానం కలిగి మరొకసారి నెల్లూరు కార్పొరేషన్ మొత్తం కలియతిరిగాము; పరిస్థితిని మరొకసారి క్షుణ్ణంగా, నిశితంగా, సూక్ష్మంగా పరిశీలన చేశాము. ఆ పరిశీలన తర్వాత మా అంచనాలో ఏ మాత్రం తప్పు, పొరపాటు లేవన్న అభిప్రాయం దృఢ పడింది. ఈ వారం కూడా, ఎన్నికలకు నాలుగు రోజుల ముందుగా మేము చెప్పేది... నెల్లూరు కార్పొరేషన్‌లో ఎగర బోయేది తెలుగుదేశం జెండా మాత్రమే. ఏ మాత్రం సందేహం లేదు, సంశయం లేదు. జాతకాలు, నక్షత్రాలు, గ్రహాలు, గుణకాలతో చెప్తున్న గాలి కబురు కాదిది; ఓటరు నాడిని నిశితంగా పరిశీలించి వేస్తున్న అంచనా.



పి.ధనుంజయరావు (ధన),
6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

పని చేసేవాళ్లనే గుర్తిద్దాం - ధనను గెలిపిద్దాం


స్వర్గీయ ఇందిరాగాంధీ


డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి


శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు


శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి
ఎమ్మెల్యే, సర్వేపల్లి

ఇదే మన



ఎన్నికల గుర్తు

ప్రజాప్రతినిధి కాకమునుపే ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమించి – సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో నూతన ఒరవడి సృష్టించి, పని చేసే మనిషిగా డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలను మెప్పించి కార్పొరేటర్ అయ్యేందుకు మనందరి అందదండలు, ఆదరాభిమానాలు కోరుతున్న

శ్రీ పి.ధనుంజయరావు (ధన) గారిని

గెలిపిద్దాం – మన డివిజన్‌లో అభివృద్ధి చేసుకుందాం.

6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

పోలింగ్ తేది: 24.09.2005

బజారుకెక్కిన బిజెపి

భారతీయ జనతా పార్టీ సంక్షోభంలో కూరుక పోతున్నది. నాయకత్వ పోరాటం ఒక ప్రక్క, ఆర్ఎస్ఎస్ పెత్తనం మరొక ప్రక్క ఆ పార్టీని సతమతం చేస్తున్నాయి. మూలాలు క్రుంగదీస్తున్నాయి. ఆ పార్టీకి మూల పురుషుడు ఎలకె అద్వానీ అన్నది నిర్వివాదాంశం. పెద్ద దిక్కు వాజ్‌పాయి అయితే అయి వుండవచ్చు; వాజ్‌పాయి ఛరిస్మాతోనే ఒకటికి రెండు ఎన్నికలలో ప్రజలు వారికి పెత్తనం కట్టబెట్టి వుండవచ్చు; వాజ్‌పాయిలోని లౌకిక భావనలు, విశాల దృక్పథాల వల్లనే రకరకాల ప్రాంతీయ పార్టీలు – బిజెపితో సిద్ధాంత పరంగా విభేదాలున్నప్పటికీ – సహవాసం చేసి వుండవచ్చు. కానీ బిజెపిని ఒక జాతీయ పార్టీగా నిలబెట్టింది మాత్రం అద్వానీయే. రెండంటే రెండు సీట్ల అనామక స్థాయి నుంచి రెండు వందల మంది ఎమ్మెల్యల స్థాయికి పెంచింది ఆయనే. అందుకోసం ఆయన అనుసరించిన పద్ధతులు, పన్నిన వ్యూహం దేశానికి మేలు కంటే కీడే ఎక్కువ చేసింది అన్న వాదన వున్నమాట నిజం. కానీ అద్వానీ ఆనాడు అయోధ్య రథయాత్ర నిర్వహించకుంటే బిజెపి పునరుజ్జీవనం జరిగి వుండేదే కాదు. ఆ తర్వాత, అంతకు ముందు కూడా అద్వానీ ఆ పార్టీకి చేసిన సేవ అంతా ఇంతా కాదు.

అటువంటి అద్వానీని చీపురు పుల్ల వలె తీసి ప్రక్కన పడేసింది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. పాకిస్తాన్ పర్యటనలో మహ్మద్ ఆలి జిన్నా గురించి నాలుగు మంచి మాటలు చెప్పిన నేరానికి ఆయన బిజెపి సారథ్యం వదిలిపెట్టే వరకు వెంటాడి, వేటాడి, మానసికంగా, రాజకీయంగా నలిపి పారేసింది సంఘ్ పరివారం. ఎన్ని రకాలుగా తనను తాను కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేసినా విఫలం కావడంతో, విసిగిపోయి, రేపు డిసెంబరులో జరిగే ప్లీనరీ సమావేశంలో తాను బిజెపి సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుంటానని తనకు తానే ప్రకటించాడు అద్వానీ. జీవచ్ఛవం వలె మిగిలివుండిన పార్టీకి పునరుజ్జీవం కల్పించిన నేతకు ఈ దుర్గతి పట్టడం నిజంగా దురదృష్టకరం.

ఇక్కడ అద్వానీ పదవి కోల్పోవడం కంటే కీలకమైన విషయాలు రెండు వున్నాయి. ఆరేళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన పార్టీ తనకంటూ ఒక సిద్ధాంతం లేకుండా ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు లోబడి పనిచేయడం సమంజసమా అన్నది మొదటి ప్రశ్న. అసలే ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం పెరిగిపోయి శిథిలమై పోతున్న దేశ రాజకీయ వ్యవస్థలో బిజెపి వంటి బలీయమైన జాతీయ పార్టీ నిర్వీర్యం కావడం ఎటువంటి దుష్పరిణామాలకు దారితీస్తుంది అన్నది రెండవ సంశయం. బిజెపికి ఆర్ఎస్ఎస్ మాతృసంస్థ కావచ్చు. కానీ వారి కార్యకలాపాలలో రాజకీయ అంశాలు లేవు. హిందూ ధర్మ సూత్రాలపై నడిచే సంస్థ మాత్రమే అది. కానీ బిజెపి ఒక రాజకీయ పార్టీ. ప్రజలకు జవాబుదారిగా వుండవలసిన సంస్థ. ఆరేళ్ల పాటు దేశ పాలనా వ్యవహారాలు నిర్వహించిన పార్టీ. అంత కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన పార్టీ తనకంటూ ఒక అస్థిత్వాన్ని, ఉనికిని, స్వయం ప్రతిపత్తిని, సిద్ధాంతాలను, విధానాలను రూపొందించుకుని, కాపాడుకోవలసిన బాధ్యత వుందా లేదా? కేవలం సంఘ్ పరివారంలోని పదిమంది చెప్పినట్లు మాత్రమే నడుచుకునే సంస్థగా అది మారిపోతే, దానికి దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించే హక్కు వుంటుందా? జిన్నాను పొగిడిన నేరానికి అద్వానీని ఇంటికి పంపడం అంటే, ఆర్ఎస్ఎస్ అనుమతి లేకుండా బిజెపి ఏ నిర్ణయమూ తీసుకోలేదని, ఏ విధానమూ రూపొందించలేదని ప్రజలకు సందేశం ఇవ్వడం తప్ప వేరు కాదు. అది సమంజసమేనా? సమర్థనీయమా? బిజెపిలో వాజ్‌పాయితో సహా లెక్కలేనంత మంది రాజకీయ నేతలున్నారు. రాజకీయానికి భాష్యం చెప్పగల రాజనీతి కోవిదులూ వున్నారు. వారందరు కూడా ఆర్ఎస్ఎస్ పెత్తనానికి మౌనంగా తల వంచడంలోని వుద్దేశాలేమిటి? అసలు ఆర్ఎస్ఎస్‌కు కావలసింది ఏమిటి?

జనబాహుళ్యం

దేశంలో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం ఎంతగా పెరిగి పోయిందో, దానివల్ల రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి దుష్పరిణామాలు సంభవిస్తున్నాయో తెలిసిన సంగతే. భిన్నత్వంలో ఏకత్వం సాధించి, అఖండంగా నిలిచిన మహత్తర దేశంగా ప్రపంచ ప్రశంసలు అందుకున్న భారతదేశం ఈనాడు పలు రకాల ప్రాంతీయ, వ్యక్తిగత వాదనలతో బలహీనపడి పోతున్నది. సంకీర్ణ రాజకీయాలతో దేశ ఐక్యతను పణంగా పెట్టి మరీ ప్రభుత్వాలు తమ పునికిని కాపాడుకోవలసిన దుర్గతి దాపురిస్తున్నది. ఈ విషాదకర పరిస్థితులలో తమ జాతీయ దృక్పథాన్ని నిలబెట్టుకుంటున్న పార్టీలు మూడే మూడు మిగిలాయి. కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టులు మాత్రమే తమవి జాతీయ పార్టీలు అని చెప్పుకోగలవిప్పుడు. ఇవి మూడు అయినా పటిష్టంగా, ఐక్యంగా వుంటేనే దేశానికి కొంతలో కొంత మేలు జరుగుతుంది. బిజెపి వంటి జాతీయ పార్టీ అంతఃకలహాలతో, బయటి పెత్తనాలతో నిర్వీర్యమై, ప్రజల మన్ననలు కోల్పోతే దేశానికి అరిష్టం తప్పదు. సంఘ్ పరివార్ సభ్యులు ఆ ప్రమాదాన్ని గ్రహించలేక పోవడం దురదృష్టకరం.

జనబాహుళ్యం

23-9-1955

పేజీలు: 8 వెల:0-2-0

సోమశిల ప్రాజెక్టుపై ఎమ్మెల్యల ఆందోళన

ఆంధ్ర రాష్ట్రంలో రెండవ ప్రణాళికలో చేర్చబడిన నందికొండ, తుంగభద్ర ఎగువ కాల్వ, వంశధార ప్రాజెక్టులతో బాటు సోమశిలను కూడా చేర్చవలసిందిగా 17 మంది తెలుగు పార్లమెంటు సభ్యులు 20తేది ప్లానింగ్ కమిషన్‌కు ఒక నివేదిక సమర్పించారు. ఈ ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చడం ఎంతైనా ముఖ్యమని అభిప్రాయం వెలిబుస్తూ, సోమశిల నిర్మాణంలో వున్న ప్రత్యేక సౌకర్యాలను ఈ క్రింది విధంగా వివరించారు.

ఇతర ప్రాజెక్టులతో పోల్చినపుడు సోమశిలను చౌకగా నిర్మించవచ్చును. దీని క్రింద దాదాపు తొమ్మిది లక్షల ఎకరాలు భూమి సాగు కాగలదు. నీటి వనరుల విషయంలోను, ఇతర విధంగానూ ఎంతో వెనుకబడిన ప్రాంతాలు దీని క్రింద చేరుతాయి. ఈ ప్రాజెక్టు వల్ల లభ్యమయ్యే నీటిని వెంటనే ఉపయోగ పెట్టుకోవచ్చును. ప్రాజెక్టు నిర్మాణానికయ్యే ఖర్చు అభివృద్ధి పన్నుల విధింపు ద్వారా రాబట్ట వచ్చును. దీనికి సంబంధించినంత వరకు యితర రాష్ట్రాలలో తగాదాలేమీ లేవు. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం పరిశీలించిన పథకాలలో యిది ఒకటి. ప్రవాహం సమృద్ధం పాలు గాకుండా అరికట్టి, ఆ నీటిని సద్వినియోగ పరచే అవకాశముంది. ఇది నీటి వసతినే గాక, 15వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని కూడా యివ్వగలదు. రాష్ట్రంలో మరే ఇతర జిల్లాలకు దీనివల్ల ఎలాంటి నష్టం వుండదు. రహదారుల సదుపాయాల కోసం, మలేరియా నివారణకు ఎక్కువ

50 ఏళ్ల క్రితం

వ్యయపరచవలసిన అవసరం లేదు. ఈ విజ్ఞాపన పత్రంలో శ్రీయుతులు వివి గిరి, బెజవాడ రామచంద్రారెడ్డి, ఆచార్య రంగా, గాదె లింగనగౌడ, కొత్త రఘురామయ్య, కెఎస్ రాఘవాచారి, బిఎస్ మూర్తి, ఎన్.రామశేషయ్య, ఆర్.శేష గిరిరావు, టిఎన్ విశ్వనాథరెడ్డి, గాంమల్లు దొర, గంగాధర శివ, ఎం.నానాదాస్, నం దూరి ప్రసాదరావు, చెలికాని రామా రావు, పైడి లక్ష్మయ్య, పివి రాఘవయ్య గారలు సంతకాలు జేశారు. ఇందులో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు, స్వతంత్రులు అన్ని పార్టీల వారు కలిశారు.

రష్యాలో గరిష్ట భూ పరిమితి 50ఎకరాలు

కళ్లుండి చూసి, చెవులుండి విని, సత్యదార్ఢ్యంతో సత్యాన్ని బయట పెట్టిన బండా కనకలింగేశ్వరరావు గారి ఉపన్యాసం నుండి –

"... తర్వాత ఒక రైతును వీరు ఎన్నెకరాలుందని అడిగాను. 50ఎకరాలు అని జవాబు చెబుతూ మా దేశంలో 50 ఎకరాలకు మించి వుండకూడదు. నాకొక పాలేరు(సేద్యగాడు) వున్నాడని చెప్పాడు.

"భూతల స్వర్గంగా, దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సోవియట్ రష్యాలో గూడా వ్యక్తిగత ఆస్తులున్నాయని దాని పరిమితి గూడా భారతీయ కమ్యూనిస్టులు సూచించే దానికంటే రెండింతలుగా వున్నదని, ఒకరి కష్టంతో బ్రతికే పరాన్నబుక్కులకు గూడా స్థానమున్నదని బండా గారి సత్య ప్రవచనాల నుంచి మనం అర్థం చేసుకోవచ్చు. సత్యాన్ని ఒక ప్రక్క బయట పెడుతూ, దుష్ప్రచారం చేస్తున్నారని ఎందుకండీ ఆవేశ పడతారు?

ధనం ఉంటేనే రాజకీయ ప్రాపకం

ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికల్లో డబ్బు కీలక పాత్ర పోషిస్తుంది. నాయకులకు పోటీ చేయదలచిన అభ్యర్థులు దబ్బిచ్చిన తర్వాతే రాజకీయ పార్టీలు బిఫారాలు ఇచ్చాయన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. జనరల్ వార్డులలో కార్పొరేటర్‌గా పోటీచేసే వాళ్లు కనీసం ఐదు లక్షలు, రిజర్వేషన్ వార్డుల్లో వారు కనీసం మూడు లక్షలు వెచ్చించక తప్పడం లేదు. ఈ డబ్బును మేయర్, ఛేర్మన్ల ఎంపిక సమయంలో గెలిచిన అభ్యర్థులు రాబట్టుకొంటారు. లేకుంటే అధికారంలోకి రాగానే బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేసి ఇప్పుడు ఖర్చు పెట్టిన దానికి పదింతలు సంపాదిస్తారు. పార్టీలు అభ్యర్థుల ఎంపికలో ఘోరమైన తప్పులు చేసినా ప్రజలు మాత్రం ప్రజాసేవా తత్పరులనే ఎన్నుకోవడం ఉత్తమం.

నెల్లూరు పి.అరుణకుమారి

తల్లితండ్రులను విధిగా చూడాలి

ఈ మధ్య కాలంలో సుప్రీం కోర్టు ఒక తీర్పు నిచ్చింది. వృద్ధ తల్లితండ్రులను చూడని బిడ్డలకు వారి ఆస్తులు సంక్రమించవని స్పష్టం చేసింది. ఆస్తులున్న తల్లితండ్రులను ఎవరో ఒకరు చూస్తారు. ఆస్తులు లేని వారి స్థితి? పిల్లల అభివృద్ధి కోసం ఆస్తులు హారతి కర్పూరం చేసిన వారి పరిస్థితి ఏమిటి? ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు తన తీర్పును పునఃసమీక్షించాలి. ఆస్తులున్నా, లేకున్నా విధిగా తల్లితండ్రులను చూడాలి. ఈ విధంగా చూడని వారిని కఠినంగా శిక్షించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలి.

నెల్లూరు సోలా జానకీదేవి

సెహభాష్ జమీన్‌రైతు

నెల్లూరు నుంచి పలు దిన పత్రికలు వెలువడుతున్నాయి. కాని ఇప్పటి వరకు వీటిలోనూ కార్పొరేషన్ 50 డివిజన్లలో పోటీలో వున్న అభ్యర్థుల పూర్తి వివరాలు, గుణగణాలు, వారి చరిత్ర, ఆర్థిక స్తోమత, గెలిచే అవకాశాలపై సమీక్ష రాలేదు. కాని సెప్టెంబరు 16తేది 'జమీన్ రైతు' సంచికలో కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష శీర్షిక పేరుతో అద్భుతంగా వ్రాశారు. ఈ సమీక్ష స్థానికులు, బయట ప్రాంతాలలో వుండే నెల్లూరీయులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. 50 డివిజన్లలో పోటీచేసే అభ్యర్థుల పుట్టు పూర్వో

జనవాణి

త్తరాలు స్వల్పకాలంలో సేకరించడం ఒక ఎత్తు, దాన్ని క్లుప్తీకరించడం మరో ఎత్తు. ఆ పని సమగ్రవంతంగా చేసిన 'జమీన్ రైతు'కు అభినందనలు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా కాంట్రాక్టర్లు, బస్తీమే సవాల్ అనేవారు ప్రజా ప్రతినిధులై కార్పొరేషన్‌కు వెళ్తే అక్కడ ఎటువంటి పరిస్థితులు నెలకొంటాయన్న దిగులు ఇప్పటి నుంచి పట్టుకొంది.

నెల్లూరు వి.అనంతరామయ్య

రాష్ట్రాన్ని నాశనం చేసింది చంద్రబాబే!

తన తొమ్మిదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన చంద్రబాబు రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు. ఎన్టీఆర్ గద్దెనెక్కగానే మద్యపానాన్ని నిషేధించారు. చంద్రబాబు పాలనలోనే ఊరూరా బెల్టుషాపులు తెరిచారు. రైతుల శ్రేయస్సు, రాష్ట్రాన్ని పరిపాలించినన్ని రోజులు తెలుగుదేశం పార్టీకి గుర్తుకు రాలేదు. వేర్పాటువాద ఉద్యమం రేగడానికి కారకుడు చంద్రబాబు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క నెల కూడా ఓవర్ డ్రాఫ్ట్ లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న కాం

తరువ 14వ పేజీలో



రాత తెలియని నేతలండీ!

నెల్లూరు కార్పొరేషన్‌లోని 50 డివిజన్ల నుంచి కార్పొరేటర్లుగా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులకు పొట్టపొడిస్తే అక్షరం ముక్క రాదు. కొందరు నామ్‌కే వాస్తేగా నాలుగు ముక్కలు చదివిన వారున్నారు. పెద్ద చదువులు చదివిన వాళ్లనైతే వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. 1డివిజన్ నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మందవ రాణి అసలు చదువుకోలేదు. సిపిఎం అభ్యర్థి అబ్దుతున్నీసా మాత్రం పదవ తరగతి వరకు చదివారు. రెండవ డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి శ్రీరాములు ఆరవ తరగతి వరకు చదివితే ఆయన ప్రత్యర్థి సిపిఎం పార్టీ అభ్యర్థి మస్తానమ్మ తొమ్మిదో తరగతికే చదువు చాలించారు. 3డివిజన్ తెలుగుదేశం అభ్యర్థి బద్రి మంజుల మాత్రం ఇంటర్ వరకు చదివారు. ఆమె ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొట్టేటి విజయలక్ష్మి ఏడవ తరగతితో సరిపెట్టుకున్నారు. 4డివిజన్‌లో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి చమర్తి రాము పాలిటెక్నిక్ వరకు చదివితే, కాంగ్రెస్ అభ్యర్థి సంక్రాంతి కళ్యాణ్ తానేమీ చదువుకోలేదని ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన డిక్లరేషన్‌లో స్పష్టం చేశారు. ఐదవ డివిజన్‌లో పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి ఓంప్రకాష్ మాత్రం ఎంఏ వరకు చదివితే ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పెళ్లూరు శ్రీనివాసులు ఇంటర్ వరకు చదువుకొన్నారు. 6డివిజన్ నుంచి పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి కిన్నెర ప్రసాద్ ఐటిఐ చదివితే ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ధన, తొమ్మిదో తరగతి దాకా చదివారు. 7డివిజన్‌లో పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి కొణతాలపల్లె శేషయ్య సెవెన్త్ వరకు చదివితే ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి దాసా లక్ష్మీనారాయణ బిఎస్సి చదివారు. 8డివిజన్‌లో తెలుగుదేశం, కాంగ్రెస్ అభ్యర్థులు సాయిలత, సుశీల అక్షరం ముక్కరాని మగువలు. 9డివిజన్‌లోని తెలుగుదేశం అభ్యర్థి ధనూజ టెన్త్ వరకు చదివితే, మేయర్ అభ్యర్థినిగా పేరు ప్రచారంలో వున్న కాంగ్రెస్ అభ్యర్థి ఉషారాణి ఇంటర్ వరకు చదివారు. 10డివిజన్‌లో సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్ ఎంబిబిఎస్ పట్టభద్రుడు; ఆయన ప్రత్యర్థి తెలుగుదేశం అభ్యర్థి వైవి సుబ్బారావు బికామ్ వరకు చదివారు. 11డివిజన్‌లో

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో చదువు సంధ్యలు లేనివారే ఎక్కువ.

సిపిఎం అభ్యర్థి టి.శివకుమారి తొమ్మిదో తరగతి చదవగా తెలుగుదేశం అభ్యర్థి సుబ్బమ్మ అసలేమీ చదవలేదు.

12 డివిజన్ నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోటంరెడ్డి సంధ్య ఇంటర్ వరకు చదివితే ఆమె ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిని కర్తం జ్యోతి ఎంఏ బియిడి చేశారు. 13 డివిజన్‌లో పోటీలో వున్న దేశం అభ్యర్థి లలితారామ్ పాలిటెక్నిక్ చదవగా, కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఖాజావలి టెన్త్ తప్పారు. 14 డివిజన్‌లో దేశం అభ్యర్థి తానే మస్తాన్‌రావు 5వ తరగతి వరకు చదవగా ఆయన ప్రత్యర్థి ఊటుకూరు ఆదిశేషయ్య టెన్త్ ఫెయిల్ అయిన వ్యక్తి. 15 డివిజన్ నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తూ, ఆ పార్టీ మేయర్ అభ్యర్థిగా ప్రకటింపబడ్డ అనూరాధ టెన్త్ వరకే చదవగా, ఆమె ప్రత్యర్థి సిపిఎంకు చెందిన శ్రీనివాసులు అసలేమీ చదవని వ్యక్తి. 16 డివిజన్‌లో దేశం అభ్యర్థి పాముల రమణయ్య బికామ్ ఫెయిల్; ఆయన ప్రత్యర్థి ఊటుకూరు కేశవరావు పదవ తరగతి వరకు చదివారు. 17 డివిజన్‌లో పోటీ చేస్తున్న దేశం అభ్యర్థి వెంకటవాణి ఇంటర్ వరకు చదవగా, ప్రత్యర్థి సిపిఎం అభ్యర్థి బుర్లా మాధురి ఓపెన్ యూనివర్శిటీలో బిఏ పూర్తి చేశారు. 18 డివిజన్‌లో పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి సంపత్‌రాజు ఎంకామ్ చదవగా ఆయన ప్రత్యర్థులు బిజెపి రఘునాథరాజు ఇంటర్, కాంగ్రెస్ అభ్యర్థి చక్రవర్తి – పదవ తరగతి వరకు చదివారు. 19 డివిజన్‌లో బిజెపి తరపున పోటీ చేస్తున్న సూళ్లూరు రమాదేవి, కాంగ్రెస్ అభ్యర్థి సౌభాగ్యమ్మలు టెన్త్ వరకు చదివారు. 20 డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి బుర్లా వెంకటేశ్వర్లు గౌడ్ ఎంకామ్, కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్ యాదవ్ టెన్త్ వరకు చదివారు. 21 డివిజన్‌లో టిడిపి అభ్యర్థి రజని అసలేమీ చదవలేదు. ప్రత్యర్థి సిపిఎం అభ్యర్థి ఇందిరమ్మ ఐదవ తరగతి వరకే చదివారు. 22 డివిజన్ దేశం అభ్యర్థి తిరుపతినాయుడు ఇంటర్, కాంగ్రెస్ అభ్యర్థి వీరారెడ్డి డిగ్రీ వరకు; 23 డివిజన్‌లో దేశం అభ్యర్థి వెంకటస్వామి నాయుడు టెన్త్, ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి దిలీప్‌కుమార్‌రెడ్డి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లమో పూర్తి చేశారు. 24 డివిజన్ దేశం అభ్యర్థి ప్రభావతి బికామ్ వరకు చదవగా, ఆమె ప్రత్యర్థి సిపిఎం అభ్యర్థి షాహినా టెన్త్ పూర్తి చేశారు. 25 డివిజన్‌లో దేశం అభ్యర్థి జి.ఎల్లయ్య తొమ్మిదో తరగతి వరకు చదవగా ప్రత్యర్థి

కొరవ 15వ పేజీలో



నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా రోడ్‌షోలో విల్సన్న పిసిసి అధ్యక్షుడు కేశవరావుతో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, 9వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఉషారాణి, బాజీ గోవర్ధన్, కేంద్రమంత్రి పనబాక లక్ష్మి



నెల్లూరు కార్పొరేషన్ 13వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఖాజావలి.



నెల్లూరు కార్పొరేషన్ 43వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి మున్వర్.

శేషయ్యకు ఓటు - మంచికి చోటు



స్వర్గీయ ఎన్టీరామారావు



శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ప్రజా సమస్యలెరిగిన వాడు
ప్రజల మేలు కోరేవాడు
నిలకడ, నిజాయితీ గలవాడు
పెద్ద మనిషి...

శ్రీ కొణతాలపల్లె శేషయ్య (RKT) గారి

గెలుపు – డివిజన్ అభివృద్ధికి మలుపు.



ఇదే మన ఎన్నికల గుర్తు

శ్రీ కొణతాలపల్లె శేషయ్య (RKT)
7వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

పోలింగ్ తేది: 24.09.2005

7వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మీరయు అభిమానులు

ఏది మందికి సేవ చేసే భాగ్యం కల్పించండి!



స్వర్గీయ ఇందిరాగాంధీ



డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీమతి పనబాక లక్ష్మి
కేంద్ర ఆరోగ్య శాఖ
సహాయ మంత్రి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు



యాలమూరి ఉషారాణి
9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

పదవీ భోగం కాదు –
ప్రజా సేవే నా ఆదర్శం
పది మందికీ సేవ చేసే భాగ్యం
కల్గుతుందనే ఎన్నికలలో పోటీ చేస్తున్నాను.
9వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిపిస్తే
అభివృద్ధే ఆశయంగా పని చేస్తాను
మీలో మనిషిగా వుంటాను.



హస్తం గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది: 24.09.2005

కలగాపులగంగా కావలి రాజకీయం!

ఎన్నిక తేది దగ్గర పడ్తున్న కొద్దీ కావలి రాజకీయం రంగులు మారుతుంది. వార్డులలో ప్రస్తుతమున్న స్థితిగతులపై సమీక్షను దిగువనిస్తున్నాం.

1వార్డు (బిసి జనరల్)

ఈ వార్డులో త్రిముఖ పోటీ జరుగుతుంది. కాంగ్రెస్, బిజెపిల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు విజయభాస్కర్, భరత్‌కుమార్ యాదవులు. వార్డులో యాదవుల ఓట్లు ఎక్కువ. రెడ్లు, ముస్లింలు యిక్కడ కీలకం కానున్నారు. దేశం అభ్యర్థి నారాయణ ప్రచారంలో వెనుకబడి పోయాడు. కాంగ్రెస్ అభ్యర్థి విజయ భాస్కర్ చివరకు బైటపడే సూచనలున్నాయి.

2వార్డు (జనరల్)

ఒకటి, రెండు వార్డులు కలిసి వున్నప్పుడే కాంగ్రెస్ ఇక్కడ విజయం సాధించింది. స్థానిక కాంగ్రెస్ నాయకుడికి టిక్కెట్ ఇవ్వక పోవడంతో గత ఎన్నికలలో రెబల్‌గా పోటీచేసి దేశం గెలుపుకు కారకుడయ్యాడు. తప్పును గుర్తించడంతో తిరిగి అదే అభ్యర్థికి కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన వార్డులో తోట వెంకటేశ్వర్లుతో కాంగ్రెస్ బోణీ కొట్టనుంది.

3వార్డు (జనరల్ మహిళ)

ఈ వార్డులో 90 శాతం వైశ్యులు. మిగతా వారు రెడ్లు, యితరులు. వంటేరు తన అభ్యర్థిని మాధవిని నిలబెట్టి దేశం అభ్యర్థికి సహకారం అందిస్తున్నారు. యిక్కడి దేశం అభ్యర్థి రమాదేవిపై వంటేరుకు ప్రత్యేక అభిమానముంది. దీంతో దేశం అభ్యర్థి చక్కా రమాదేవి గెలుపు నిర్ణయమై పోయిందీ వార్డులో.

4వార్డు (బిసి మహిళ)

ఈ వార్డులో యాదవులు, రెడ్లు జాస్తి. దేశం అభ్యర్థిని లక్ష్మిని దెబ్బకొట్టడానికి వంటేరు ప్రయత్నిస్తున్నారు. దీనిని అడ్డుకోవడానికి కావలి దేశం నేత రామకోటారెడ్డి ప్రయత్నిస్తున్నారు. వంటేరు సైతం ఆశ పెట్టుకున్న వార్డులలో యిది ఒకటి. దేశం ఓట్లు చీలితే, కాంగ్రెస్‌కు లాభం. అయితే ఎన్నికలు దగ్గర పడ్తున్న కొద్దీ వంటేరు అభ్యర్థి రాధ వేగం తగ్గుతోంది.

5వార్డు (ఎస్‌టి జనరల్)

ఎస్‌టి వార్డు కావడంతో ఎవరూ ఆసక్తి చూపడం లేదు. అయితే దేశం నాయకుడు రామకోటారెడ్డికి కాలనీల్లో మంచి పలుకుబడి వుంది. మొత్తం మీద ఇక్కడ దబ్బుదే విజయం.

6వార్డు (బిసి జనరల్)

వంటేరు అభ్యర్థి రవీంద్రబాబు పోటీ కారణంగా ఈ వార్డుకు మంచి పోటీ వుంది. యాదవులు, రెడ్ల ఓట్లు చెరి సమానంగా వున్నాయి. దేశం అభ్యర్థి శ్రీను వైపు యాదవులు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ ఓటర్లు స్థిరంగా వుండి, వంటేరు

కావలి మునిసిపాలిటీ ఎన్నికల సమీక్ష

అభ్యర్థి దేశం ఓట్లను చీల్చితే కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ విజయం సాధించవచ్చు. రెడ్లందరూ వంటేరు అభ్యర్థి పక్షాన వున్నారు. కానీ అధిక శాతం మొగ్గు దేశం వైపు వుంది.

7వార్డు (జనరల్)

డబ్బు, చీరలు, రవికలు, కుంకుమ భరిణెలు యిలా ఎన్ని యివ్వాలో అన్నీ యివ్వడానికి ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులు సిద్ధమయ్యారు. డబ్బును వెదజల్లలేక కాంగ్రెస్ అభ్యర్థి కె.శ్రీనివాసులు మూడో స్థానంలోకి వెళ్లిపోయాడు. స్వయంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు, కోటీశ్వరుడు కె.సత్యనారాయణ రంగంలో వుండటంతో ఓటు విలువ పెరిగిపోతోంది. కావలిలో బిజెపి గెలుచుకునే మొదటి వార్డు ఇది.

8వార్డు (బిసి జనరల్)

గత ఎన్నికలలో రెబల్ వల్ల ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి హాస్సేన్ ఈసారి జాగ్రత్త పడ్డారు. గత ఎన్నికలలో పోటీపడిన వారే తిరిగి పోటీపడుతున్నారు. అభ్యర్థులు యిద్దరూ ముస్లింలే. వార్డు కూడా ముస్లింలదే. ఈ వార్డులో కాంగ్రెస్ విజయం నిర్ణయమై పోయింది.

9వార్డు (జనరల్ మహిళ)

గత ఎన్నికలలో పనిచేసే అభ్యర్థికి కాక, మరొకరికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడంతో ఓడిపోయింది. తిరిగి ఆ తప్పు చేయక పోవడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని తోట లావణ్య గెలవనున్నారు.

10వార్డు (ఎస్‌సి జనరల్)

కాంగ్రెస్ అభ్యర్థి కె.శ్రీనివాసులుకు పని చేసే వాడుగా, మంచివాడుగా పేరుంది. వంటేరు అభ్యర్థి కొండమ్మ హడావుడి కూడా ఎక్కువగా వుంది. దేశం ఓట్లు చీలితే, కాంగ్రెస్‌కు లాభం.

11వార్డు (ఎస్‌సి జనరల్)

వార్డులో పోటీ వంటేరు, దేశం అభ్యర్థుల మధ్య వుంది. అనాదిగా దేశంలో వున్న వారంతా, టిక్కెట్ల కేటాయింపులో తేడాలు రావడంతో వంటేరు అభ్యర్థి బ్రహ్మయ్యకు మద్దతిస్తున్నారు. సామూహిక వివాహాలు, స్వంత నిధులతో రుణాలు, ఇళ్ల నిర్మాణం వంటి వాగ్దానాలు వంటేరు ఈ వార్డులో చేశారు.

12వార్డు (ఎస్‌సి మహిళ)

వార్డుల మార్పులో సగం ఎస్‌సిలు, సగం జనరల్ ఓటర్లున్నారు. ఎస్‌సి ఓట్లు నిలువునా దేశం, కాంగ్రెస్‌ల మధ్య చీలిపోయాయి. వంటేరు అభ్యర్థిగా విజయకుమారి రంగంలో వున్నారు. దీనితో వార్డులో ప్రతిరోజూ టీచర్ల హడావుడి ఎక్కువగా వుంది. సెంటర్లో నిలబడి టీచర్లు దారిన పోయే వారందరినీ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కాని రెడ్లు, బ్రాహ్మణులు ఎవరికి ఓట్లు వేస్తే వారిదే విజయం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మంగమ్మ అందరికి తెలిసిన వ్యక్తి. మూడుసార్లు గెలిచి వుండడంతో

తరువ 11వ పేజీలో

పుట్టా గెలుపు - అభివృద్ధికి మలుపు



స్వర్గీయ ఇందిరాగాంధీ


శ్రీమతి సోనియాగాంధీ
ఏఐసిసి అధ్యక్షురాలు


డా॥వైఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి


శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు


శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే, రాపూరు



ఎన్నికలతో నిమిత్తం లేదు
పదవులతో పని లేదు
వేరే వ్యాపకమేదీ లేదు
ఎన్నికైపోయిన తర్వాత
ఎక్కడకు వెళ్లి వెతకాలనే చింత లేదు.
ఎప్పుడు ఎవరు పిలిచినా
ముందు నిలిచే
శ్రీ పుట్టా రామకృష్ణారెడ్డి గారిని
గెలిపిద్దాం - 40వ డివిజన్‌ను
అభివృద్ధి చేసుకొందాం.


హస్తం గుర్తుకే మన ఓటు

శ్రీ పుట్టా రామకృష్ణారెడ్డి
40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

పోలింగ్ తేది:
24.09.2005

40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

ప్రజా సేవకురాలు పులిమి శైలజ


స్వర్గీయ ఇందిరాగాంధీ


శ్రీమతి సోనియాగాంధీ
ఏఐసిసి అధ్యక్షురాలు


డా॥వైఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి


శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు


శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే, రాపూరు

పదహారణాల ప్రజల మనిషి
ప్రజలతో ప్రజల మధ్య
ప్రజల కోసం ప్రతిదినం
ప్రతిక్షణం కాలం గడిపే
నిజమైన ప్రజా సేవకురాలు
శ్రీమతి పులిమి శైలజ ను
నెల్లూరు కార్పొరేషన్ 38వ డివిజన్
కార్పొరేటర్‌గా గెలిపించుకొని
సమస్యలన్నీ తీర్చుకుందాం.



శ్రీమతి పులిమి శైలజ
38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి


హస్తం గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది:
24.09.2005

38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

ఐదవ సోదరుడని చెప్పినా విన్పించుకోవడం లేదు!

రామయ్య స్పీడ్

నాయుడు గారి కోడలు ఉషారాణి పోటీలో వున్నది. ఆమె మేయర్ అభ్యర్థి అని ప్రచారం పెట్టారు కూడా. అది నిజం కాకపోవచ్చు. వివేకానందరెడ్డి మనసు ఒప్పి ఒక కమ్మ అభ్యర్థికి అంత అవకాశం ఇస్తారని భావించలేము. ఈ ప్రాంతంలోని కమ్మ ఓట్లను తెలుగుదేశం నుంచి ఆకర్షించడానికి ఈ ఎత్తు ఎత్తినట్లున్నాడు. పిసిసి పెద్ద కేశవరావు రోడ్‌షోలో ఆమెను జీప్ ఎక్కించి పెద్ద షో చేశారు. నిజానికి ఇక్కడ కాంగ్రెస్ గెలవడానికి ఇన్ని డ్రామాలు అవసరం లేదు. రామచంద్రయ్య నాయుడు గారి పలుకుబడి ఒక్కటే చాలు. కానీ ఈసారి తెలుగుదేశం అభ్యర్థిని ధనూజ ఆయన కోటను బ్రద్దలు కొట్టేటట్లు కన్పడుతున్నది. ఆమె రెడ్డి కుటుంబీకురాలు. ఇద్దరి మధ్య ఇంచుమించు కులపోరు వలె వుంది. ఎవరు నెగ్గుకొస్తారో వేచి చూడవలసిందే. చింతారెడ్డిపాళెం డొంక ప్రాంతానికి చెందిన 14 డివిజన్ మామూలు పరిస్థితులలో కాంగ్రెస్ స్వంతం క్రింద లెక్క అయితే ఈసారి ఇక్కడ ఆనం భక్తవత్సలరెడ్డి గారి కుమారుడు రమణారెడ్డి తెలుగుదేశం జెండా ఎగరవేయాలని ప్రయత్నిస్తున్నాడు. ఆనం కుటుంబంలో ఎవరి పెత్తనాన్ని ఇక్కడి ఓటర్లు అంగీకరిస్తారో వారిదే గెలుపు; అందుకే అంత తీవ్రంగా వుంది పోటీ.

ఐదో సోదరుడట!

ఎసి స్టేడియం నుంచి వేదాయపాళెం వరకు వున్న 27 డివిజన్‌లో ఆనం కుటుంబ ప్రతిష్ట పణంగా పెడుతున్నారు. వారి ఆంతరంగిక అనుచరుడు సన్నపురెడ్డి (ఆయిల్‌మిల్) పెంచలరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి. ఆయన తమకు ఐదవ సోదరుడని, తమ ఇంట్లోని వాడని రామనారాయణరెడ్డి ఇల్లిల్లా తిరిగి చెప్తున్నాడు. మామూలుగా అయితే పెంచలరెడ్డి సులువుగా గెల్చి వుండాలి. కానీ ఆయన సోదరుడు సుబ్బారెడ్డి ఒక ప్రక్క రాజరాజేశ్వరి దేవస్థానం మాజీ ఛేర్మన్ కెవి రాఘవరెడ్డి మరొక ప్రక్క కాంగ్రెస్ ఓట్లను చీల్చి చెండాడుతున్నారు. మధ్యలో తెలుగుదేశం తన్నుక పోయినా ఆశ్చర్యం లేదు. కానీ చూడడానికి మాత్రం పోటీ మహారంజుగా వుంది. ద్రవ్యం ద్రవమై పారుతున్నది.

కామ్రేడ్లకు నాలుగే?

సిపిఎంకు సంబంధించి 2, 11, 24, 26 డివిజన్లలో గెలుపు ఖాయం కావచ్చునని ఒక అంచనా. రెండవ డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి పట్ల వున్న వ్యక్తిగత ప్రచారాలు కమ్యూనిస్టులకు అయాచితంగా వుపయోగపడుతున్నాయి. 11 డివిజన్ ఎస్టీ మహిళ వార్డు; ఎవరూ పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. సిపిఎంకు బలమైన ప్రాంతం. 24 డివిజన్‌లోని పేద ప్రజలకు సిపిఎం స్థానిక నేతలు చాలా మేలు చేసి వున్నారు. వారు దానికి కృతజ్ఞతలు ఓట్ల రూపంలో తీర్చుకుంటారన్నది అంచనా. 46 డివిజన్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిది. పార్టీ పరంగా కంటే వ్యక్తిగా బలవంతుడు; స్థితిమంతుడు. తెలుగుదేశం పోటీ పెద్దగా లేదు.

సిపిఎంలో చాలా కీలక వ్యక్తి అయిన మాదాల వెంకటేశ్వర్లు 25 డివిజన్ నుంచి పోటీ చేస్తున్నాడు. మామూలు పరిస్థితి అయితే ఇక్కడ అతడి గెలుపు సునాయాసం కావాలి. కానీ తెలుగుదేశం అభ్యర్థి జి.ఎల్లయ్య ఆయాసం తెప్పిస్తున్నాడు. ముమ్మరంగా వున్న పోటీలో గెలుపు ఎవరిదో చెప్పడం కష్టం. సిపిఎం పోటీ చేస్తున్న ఎనిమిది స్థానాలూ చేజారిపోయినట్లే లెక్క

బిజెపికి ఒక్కటంటే ఒక్కటి

బిజెపి పేరుకు ముప్పయి వరకు స్థానాలలో పోటీ పెట్టింది. కానీ గెలుపుకు దగ్గరగా వుండేది ఒక్క 47వార్డులో మాత్రమే. పాత కౌన్సిలర్ కప్పిర శ్రీనివాసులు తన వ్యక్తిగత ప్రాబల్యంతో తెలుగుదేశం, కాంగ్రెస్‌ను వుడకాడిస్తున్నాడు. 38 వార్డులో కరణం భాస్కర్ సతీమణి సుభాషిణి పోటీ కూడా కొంత వరకు ప్రస్తావించదగిందే. ఇవి రెండూ తప్ప ఇంకెక్కడా బిజెపి గురించి మాట్లాడుకోవలసిన అవసరం లేదు.

దేశానికి పందొమ్మిది!

తెలుగుదేశం పార్టీ పరిస్థితి మాత్రం ఊహించిన దానికంటే మెరుగ్గా వుంది. వారి అభ్యర్థులు దాదాపు 19 స్థానాలలో గెలుపుకు సమీపంలో వున్నారు. 1, 3, 4, 5, 7, 10, 12, 15, 19, 21, 23, 26, 28, 31, 37, 42, 43, 48, 50 డివిజన్లు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా కన్పిస్తున్నాయి.

ఎన్నికల సమీక్ష

(2వ పేజీ కొరవ)

అయితే ఈసారి ఆ పార్టీ అభ్యర్థి కొణతాల పల్లె శేషయ్య అహంకారి అనే మాట విన్పడుతున్నది. ఆ ఒక్క అలుకతో వైశ్యులు మనసు మార్చుకుంటే ఫలితం తారుమారు కావచ్చు; కాంగ్రెస్ అభ్యర్థి దాసా లక్ష్మీనారాయణకు దాన్ని తనకు అనుకూలంగా మలచుకునే చాతుర్యం వున్నట్లు లేదు. 10 డివిజన్‌లో, డివిజన్‌కు ఏ సంబంధం లేని డాక్టర్ సుధాకర్‌ను నిలబెట్టింది సిపిఐ పార్టీ. ఆయన మంచి వాడే; కార్పొరేషన్‌లో అటువంటి విద్యావంతులు వుండడం మంచిదే. కానీ, రాజకీయాలకు కావలసింది మంచితనం కాదు కదా? తెలుగుదేశం నాయకుడు శ్రీధర్‌కృష్ణారెడ్డి గీసిన గిరి దాటని ఈ డివిజన్‌లో ఫలితం వేరుగా ఊహించడం వెర్రితనం.

కోటంరెడ్డికి వన్‌వే!

గత ఎన్నికలో ఆనం వివేకానందరెడ్డి సోదరుడు జయకుమారరెడ్డికి ఓటమి రుచి చూపించిన తెలుగుదేశం వీరకిశోరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డివిజన్ ఇది. ఆయన భార్య కోటంరెడ్డి సంధ్య పోటీలో వుంది. ఆనం వారినే మట్టి కరిపించిన వాడికి, కాంగ్రెస్ అభ్యర్థిని కర్రం త్యాగిని వెనక్కు నెట్టడం పెద్ద కష్టమా? తెలుగుదేశం విజయం సునాయాసం ఇక్కడ. కాలం కలిసి వస్తే మేయర్ అయ్యే అవకాశం వుంది కోటంరెడ్డి సంధ్యకు. తెలుగుదేశం అధికారికంగా మేయర్ అభ్యర్థని ప్రకటించిన తాళ్లపాక అనూరాధ పోటీ చేస్తున్న 15 డివిజన్‌లో సిపిఎం గట్టి పోటీ ఇస్తున్నది. తాము గెలుస్తామని కూడా నమ్మకంతో వుంది. అనూరాధను అంత తక్కువగా అంచనా వేయడం కమ్యూనిస్టుల అమాయకత్వం అనడం నిజం. రమేష్‌రెడ్డి, అనూరాధలు ఎన్ని తప్పులు చేసినా, నగరంలో ఒక బలమైన వర్గం వారిని అభిమానిస్తూనే వుంది. పేద వర్గంలో కూడా వారికి గుర్తింపు వుంది. మేయర్‌గా బహిరంగంగా ప్రకటింపబడిన అభ్యర్థినిని ఓడించడం అంత సులభమా? అది కమ్యూనిస్టుల తరమా? ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాత్రం ఇల్లిల్లూ తిరిగి అనూరాధకు ఓటు వేయవద్దని బ్రతిమలాడుతున్నాడు. రామలింగాపురం ప్రాంతంలోని 19 డివిజన్‌లో మాజీ కౌన్సిలర్ దేవరాజులు భార్య సూళ్లూరు రమాదేవి తెలుగుదేశం అభ్యర్థిని; ఆమెకు గట్టి పోటీ కూడా ఇవ్వలేక పోతున్నది కాంగ్రెస్ అభ్యర్థిని సౌభాగ్యమ్మ. 21 డివిజన్ కూడా మహిళలదే; తెలుగుదేశం జోరు ముందు సిపిఎం వెలవెల పోతున్నది. 23 డివిజన్‌లో పోటీ తెలుగుదేశం వెంకటస్వామి నాయుడు, స్వతంత్రుడు నరేంద్రల మధ్యనే వుంది; కాంగ్రెస్ అభ్యర్థి దిలీప్‌కు డిపాజిట్ దక్కితే మహా గొప్ప. 26లో కూడా మాజీ కౌన్సిలర్ భువనగిరి మధు భార్య జ్యోతి మెరుగ్గా వుంది. కాంగ్రెస్ పక్షంగా ఒక తిరుగుబాటు అభ్యర్థిని వుండడం ఆమెకు అనుకూలమైంది. 28 డివిజన్ కూడా తెలుగుదేశానికి సునాయాసంగా పడ్డి పడుతున్నది.




నెల్లూరు కార్పొరేషన్ 45వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పడవల సుధాకర్.

ఆదాల ప్రిస్టేజి నిలబడుతుందా?

ఆదాల ప్రభాకరరెడ్డికి అత్యంత ప్రతిష్టాత్మకమైనది 30 డివిజన్. కాంగ్రెస్‌లో పుట్టి కాంగ్రెస్‌తోనే పెరిగిన ఇందిరాభవన్ సుధాకర్ నోట్లో మట్టి కొట్టి, తెలుగుదేశం నుంచి వలస వచ్చిన స్వర్ణా వెంకయ్యకు టిక్కెట్ ఇప్పించాడు ప్రభాకరరెడ్డి. వెంకయ్య ఓడితే తన పరువు పోతుందన్న భయం ఆయనలో వుంది. అందుకోసం ఆ వార్డులో ధనరాసులు క్రుమ్మరిస్తున్నాడు. కానీ డబ్బుతో ఓటమి ఆపడం ఆయన తరం అయ్యేటట్లు కన్పడడం లేదు. తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేసిన ఆవుల రాజరత్నం పరిస్థితిని మరింత వికటింప జేస్తున్నాడు. దానితో తెలుగుదేశం లాభపడ బోతున్నది. 31 డివిజన్‌లో కూడా తెలుగుదేశం గెలుపుకు దగ్గరలో వుంది. మూలాపేట ప్రాంతానికి చెందిన 37 డివిజన్ పోటీ కష్టంగా కన్పిస్తున్నప్పటికీ తుది ఫలితం మాత్రం తెలుగుదేశం వైపే వుంటుందని అంచనా. 42 డివిజన్, ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి ప్రతిష్టా సమస్య. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ముప్పసాని శ్రీనివాసులుకు, ఆయనకు ఏదో తెలియని చుట్టరికం వుంది. అందువల్లనే తెలుగుదేశం నుంచి కొత్తగా

తరువ 7వ పేజీలో



లక్ష్మీనారాయణ గెలుపు - అభివృద్ధికి మలుపు!



స్వర్గీయ ఇందిరాగాంధీ



డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి ఎమ్మెల్యే వెంకటగిరి



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే నెల్లూరు



శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డి దేనుపు మాజీ అధ్యక్షులు

నిష్కల్మష ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం

7వ డివిజన్ ప్రజల ఆశాదీపం శ్రీ **దాసా లక్ష్మీనారాయణ, B.Sc.,** అభ్యర్థిత్వం.

ఆయన్ను మనసునిండుగా ఆశీర్వదిద్దాం.

మనకు అందగా వుంచుకొందాం.



హస్తం గుర్తుకే మీ ఓటు

మందరింటి శ్రీనివాసులు	దాసా బ్రదర్స్
చిట్టూరి వెంకటశేషు	చంద్ర, సాయిబాబా కటౌట్స్

దాసా లక్ష్మీనారాయణ, B.Sc.,
7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

పోలింగ్ తేదీ:
24.09.2005

సందానిపై కక్ష ఏ చిచ్చుకు దారితీస్తుందో...?

వచ్చినా, వీసమెత్తు రాజకీయ ఉపయోగం లేకపోయినా ఆ వ్యక్తి చేసే తప్పుడు పనులన్నిటికీ మద్దతు ఇస్తూ వస్తున్నాడు. మునిసిపాలిటీలో అధికారులను బెదరించి, దోచుకోవడానికి సహకారం అందజేశాడింతకాలం. ఇప్పుడు అభ్యర్థిగా నిలబెట్టి కార్పొరేషన్ దోపిడీని అధికారయుతం చేయాలన్నది ఎమ్మెల్యే ఆశ. కానీ అది నెరవేరడం కల్ల అన్పిస్తున్నది. ఇక్కడ గెలుపు తెలుగుదేశం వరం కావడం ఖాయం. 43, 48, 50 డివిజన్లను కూడా తెలుగుదేశం సునాయాసంగా గెలుచుకునే అవకాశం వుంది.

కుదురుకొన్న సంపత్‌రాజు

ఇవి కాక, పోటీ తీవ్రంగా వున్న మరొక ఐదారు డివిజన్‌లలో కూడా మొగ్గ వసుపు చొక్కాల వైపే తూగుతున్నట్లు కన్పడుతున్నది. 8 డివిజన్‌లో బిజెపి, తెలుగుదేశం మధ్యనే పోటీ అంటున్నారు; కాంగ్రెస్ బాగా వెనుకబడి పోయింది. 17 డివిజన్‌లో సిపిఎం బలహీన పడింది; తెలుగుదేశం, స్వతంత్రురాలు నిర్మలమ్మల మధ్య పోటీ నడుస్తున్నది. 18 డివిజన్‌లో బిజెపి అభ్యర్థి రఘునాథరాజు దడబడలు సృష్టిస్తున్నారు కానీ, చివరకొచ్చే సరికి తెలుగుదేశం అభ్యర్థి ఒట్టూరు సంపత్ రాజు మెడలోనే వరమాల పడవచ్చునని అంచనా. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి చక్రవర్తి గత ఎన్నికలలో స్వతంత్రుడిగా పోటీచేసి కొద్ది తేడాతో ఓడిపోయాడు. ఈసారి పార్టీ టిక్కెట్ వుంది కాబట్టి ఆ తేడా సులభంగా పొందుతాడన్నది ఆశ. కానీ అప్పటికీ ఇప్పటికీ చాలా వ్యత్యాసం వుంది. అప్పట్లో ఇక్కడ బిజెపి అభ్యర్థి పోటీ చేశాడు; ఇప్పుడు తెలుగుదేశం నేరుగా పోటీలోకి దిగింది. రెండు గుర్తుల మధ్య వున్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోలేక పోవడం అమాయకత్వం.

కీలారి బ్రదర్స్‌కు ఎదురేలేదు!

చివరగా 22 డివిజన్. సర్వేవల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి ప్రతిష్ట ముడిపడిన డివిజన్ ఇది, కీలకమైనది. కమ్యూనిస్టు నేపథ్యం కల్గిన వీరారెడ్డి అనే వ్యక్తిని కాంగ్రెస్ అభ్యర్థిగా దింపారాయన. డబ్బు దస్కం కల్గిన వాడు కాబట్టి, సులభంగా గెలుస్తాడన్నది ఆశ. మొదట్లో అట్లనే అన్పించింది కూడా. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలుగుదేశం నగర అధ్యక్షుడు వెంకటస్వామి నాయుడు సోదరుడు తిరుపతి నాయుడు ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థి. డబ్బులో కాంగ్రెస్‌కు ఏ మాత్రం తీసిపోవడం లేదు. పోటీ చాలా తీవ్రంగా నడుస్తున్నది. కొత్తగా ఓటర్ల జాబితాలో జరిగిన కొన్ని మార్పులు తెలుగుదేశం అభ్యర్థికి అనుకూలం అయ్యాయని చెప్తున్నారు. పోటీ ఎంత తీవ్రంగా కన్పించినా చివరికొచ్చే సరికి తెలుగుదేశం పై చేయి సాధించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

ఈ పార్టీలన్నిటి కంటే స్వతంత్రులది పెద్ద అలజడిగా వుంది. నాలుగు డివిజన్‌లలో వారు గెలుపు సరిహద్దుల వరకు వచ్చి వున్నారు. నగరం మొత్తం దృష్టిని ఆకర్షిస్తుండే డివిజన్ - 44. కాంగ్రెస్ రెబల్‌గా మాజీ వైస్‌ఛేర్మన్ సందానీబాష, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి సహకారంతో మాజీ కమ్యూనిస్టు, మార్కెట్ నాగేశ్వరరావు ఢీకొంటున్నారిక్కడ. కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులు నామమాత్రమే. నాగేశ్వరరావుకు నేరుగా టిక్కెట్ ఇస్తే కమ్యూనిస్టులు అభ్యంతరం చెప్తారని ఆయన చేత స్వతంత్రుడిగా నామినేషన్ వేయించాడు వివేకానందరెడ్డి. ఆయనైతే తప్ప సందానీబాషను ఓడించడం వీలు కాదు అన్నది అంచనా. చివరి నిమిషంలో కాంగ్రెస్ అభ్యర్థి మౌజును బలహీన పరచి, ఆ ఓట్లన్నిటినీ నాగేశ్వరరావుకు మళ్లించాలని పెద్ద పథకమే వేశారు. అయితే మౌజు అందుకు ఒప్పుకున్నట్లు లేదు. తాను నామకార్థం అయ్యానని అర్థం

ఎన్నికల సమీక్ష

(6వ పేజీ కొరవ)

కాగానే, తన బలాన్ని కూడా సందానీ బాషకు అందిస్తున్నాడని చెప్తున్నారు. తెలుగుదేశం అభ్యర్థి కూడా అదే దారిలో నడుస్తున్నాడు. దానితో ఇటీవలనే కాంగ్రెస్‌లో చేరిన షమ్మీని నాగేశ్వరరావుకు అండగా నిలిపాడు వివేకా. ఎట్లైనా సరే సందానీబాషను కార్పొరేషన్ ఆవరణలోకి రానివ్వకుండా అడ్డగించాలన్నది ఎమ్మెల్యే తాపత్రయం. అందుకు తగిన మందీ మార్బలం, డబ్బు దస్కం, భుజబలం దండిగా వుంది నాగేశ్వరరావు దగ్గర. అయితే సందానీకి ముస్లింల ప్రతినిధి అన్న గుర్తింపు వుండడంతో వారంతా ఏకమౌతున్నారు. దీనితో ఆ డివిజన్‌లో రామరావణ యుద్ధం జరగబోతున్నది. పోలింగ్ రోజు అల్లర్లు, దౌర్జన్యాలు కూడా అధికంగా వుండబోతాయి. ముస్లింల మద్దతు సందానీని విజయం వైపు నడిపిస్తున్నది.

పద్మవ్యూహంలో పదవల

ఆ ప్రక్కనే వున్న 45 డివిజన్‌లో పదవల సుధాకర్ కూడా వివేకానందరెడ్డి పరోక్ష మద్దతుతో నిలబడిన స్వతంత్రుడే. అందువల్ల ఇక్కడ కాంగ్రెస్‌కు బలహీనుడిని నిలిపారు. పోటీ సుధాకర్‌కు, తెలుగుదేశానికి మధ్య జరుగుతున్నది. సుధాకర్ ఘటనా ఘటన సమర్థుడని పేరు. సందానిబాషకు పలుకుబడి వున్న డివిజన్ ఇది. సుధాకర్‌ను ఓడించాలన్న ప్రయత్నం సిపిఎం పార్టీ కూడా అధికారికంగానే చేస్తున్నదని చెప్తున్నారు. ఈ రెండు శక్తులను ఎదిరించి, తెలుగుదేశం అభ్యర్థిని ఢీకొనడం సుధాకర్‌కు సాధ్యమా? చూడాలి.

వివేకా మాయ

39 డివిజన్‌లో జరీనా సుల్తానా స్వతంత్ర అభ్యర్థిత్వం కూడా వివేకానంద రెడ్డి రాజకీయ మాయ ఫలితమే. అక్కడ పనబాక లక్ష్మి సిఫార్సుతో కాంగ్రెస్ టిక్కెట్ తెచ్చుకున్న సల్మాబేగం అంటే ఆయనకు పడదు; టిక్కెట్ అడ్డగించలేక, ఈ దారి పట్టాడు. పల్లానా విద్యావంతురాలైన ముస్లిం మహిళ. గెలిచే అవకాశాలు పుష్కలంగా వున్నాయి. 29 డివిజన్‌లో మాజీ కౌన్సిలర్ నరసింహాలు గౌడ్ భార్య సుగుణమ్మ గౌడ్ స్వతంత్రురాలిగా పోటీ చేస్తున్నారు. గౌడ్ జనం మనిషి. పదవి వున్నా లేకున్నా వారి మధ్యనే తిరిగే సామాజిక కార్యకర్త. అందువల్ల అక్కడి ఓటర్లు పార్టీలను ప్రక్కన పెట్టి ఆయన్ను అభిమానిస్తున్నట్లు కన్పడుతున్నది. 49 డివిజన్‌లో ఫయాజ్ కూడా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి. మొదట మొదట గెలిచే అవకాశాలు కూడా వుండినాయి. కానీ కాంగ్రెస్ నుంచే మరొక రెబల్ అభ్యర్థిగా మునాఫ్ రంగంలోకి దిగడంతో ఓట్లు చీలిపోయి తెలుగుదేశం పార్టీ బలపడుతున్నదిక్కడ.



నెల్లూరు కార్పొరేషన్ 23వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మేకల నరేంద్రరెడ్డి.

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ సమీక్ష ఇదీ. మొత్తం మీద చెప్పాలంటే - మొదటే చెప్పినట్లు తెలుగుదేశం గాలి బలంగా వీస్తున్నది. మేయర్ పదవి కూడా వారిదేనన్నది మా దృఢ అభిప్రాయం.

జై తెలుగుదేశం జై ఎన్టీఆర్ జై చంద్రబాబు

సమర్థతకు చోటివ్వండి - మున్వర్‌ను గెలిపించండి!



స్వర్గీయ ఎన్టీరామారావు | శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు | శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి | శ్రీమతి తాళ్ళపాక అనూరాధ



జెండావీధిలో గల్లీలన్నీ తెలిసినవాడు,
అర్ధరాత్రి పిలిచినా పలికేవాడు
మనలో ఒకడు
పదవి కోసం రాజకీయాలు చేయని
ఆదర్శ యువకుడు

జనాబ్ షేక్ మున్వర్ గారి

గెలుపు 43వ డివిజన్ అభివృద్ధికి మలుపు.



ఇదే మన ఎన్నికల గుర్తు


జనాబ్ షేక్ మున్వర్
43వ డివిజన్
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

పోలింగ్ తేది: 24.09.2005

43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు







డాక్టర్ మారం సుధాకర్
10వ డివిజన్ సిపిఐ పార్టీ అభ్యర్థి

10వ డివిజన్ ఓటరు మహాశయులకు నమస్కారం

మొన్న మీ ఇంటికి వచ్చాను...
నిన్న వచ్చాను...
ఈ రోజు వచ్చాను...
రేపు కూడా వచ్చి మీ సమస్యలు పరిష్కారం చేస్తాను.
మీరు ఎప్పుడు పిలిచినా మీకు అందుబాటులో వుండి
డివిజన్ అభివృద్ధికి కృషి చేయగలనని మనవి
చేస్తున్నాను. కాబట్టి కాంగ్రెస్, సిపిఎం బలపరచిన
సిపిఐ అభ్యర్థి ఎన్నికల గుర్తు కంకి కొడవలికి
మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి నన్ను దీవించి
గెలిపించ ప్రార్థన.

...డాక్టర్ మారం సుధాకర్



కంకి కొడవలి గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది: 24.09.2005

Space Donated By N.Jagadeesh CPI Town Secretary

నెల్లూరు ముచ్చట్లు

[illegible]

ప్రధాని రాక

ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ 21తేది శ్రీహరికోటలోని షార్ కేంద్రానికి విచ్చేశారు. సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్‌ను సందర్శించి, ఆర్‌హెచ్ మినీ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. ఇటీవలే కొత్తగా కట్టిన సెకండ్ ల్యాంచ్‌ప్యాడ్‌ను పరిశీలించారు. వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్ పరిశీలన అనంతరం ఇస్రో, షార్ విజయాలతో రూపొందించిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మిషన్ కంట్రోల్ సెంటర్‌ను చూడడంతో పాటు జీరో పాయింట్‌లో ఇస్రో పితామహుడు సతీష్‌ధావన్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇక్కడే ఇస్రో ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించి కాసేపు విశ్రాంతి అనంతరం తిరుమల బయలుదేరి వెళ్లారు.

ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి, చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, వ్యవసాయ మంత్రి రఘువీరారెడ్డి, ఇస్రో ఛేర్మన్ మాధవన్ నాయర్, జిల్లా కలెక్టర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బొమ్మ పెట్టుకునే అర్హత లేదు!

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర రెడ్డికి ఎదురైన ప్రశ్న ఇది. నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందిరమ్మ, రాజీవ్, సోనియాగాంధీ వంటి నేతల బొమ్మలు తగిలించిన జీప్ ఎక్కి తిరిగారాయన. ఒక వీధిలోకి ఆ జీపులో రాగానే, కొందరు మహిళలు అడ్డగించి, ఇందిరమ్మ బొమ్మ పెట్టుకునే అర్హత నీకెక్కడిదని నిలదీశారు. వారి ఆవేశం చూసిన ప్రభాకరరెడ్డికి సమాధానం చెప్పేందుకు మాటలు తోచక, నిశ్శబ్దంగా జీప్ వెనక్కు తిప్పుకుని వెళ్లిపోయారు. చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవా అని పెద్దలెప్పుడో చెప్పారు కదా?

కోరిన వారికి కోరినంత డబ్బు

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అభ్యర్థులకు ఈసారి డబ్బుకు వెతుక్కునే పరిస్థితే లేకుండా పోయింది. అధికార పార్టీ కావడంతో అభ్యర్థులు తమ తమ ప్రాంతాలలో వున్న ప్రభుత్వ అధికారుల నుంచి, కాంట్రాక్టర్ల నుంచి, అంగళ్ల నుంచి భారీగా చందాలు దండుకున్నారు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఒక్కొక్క అభ్యర్థికి లక్ష రూపాయల లెక్కన అందజేశారని వినికిడి. పిసిసి పరిశీలకుడు బాజీ గోవర్ధన్ ఈ మొత్తం సొమ్ము మూటకట్టి ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చేతిలో పెట్టారు. గూడూరు, వెంకటగిరి స్థానాలకు కూడా ఇవే మోస్తరు వార్డులకు ముప్పయి వేల లెక్కన ముఖ్యమంత్రి వాటా తెచ్చి ఇచ్చారని వినికిడి. ఇవి కాక ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి తన పలుకుబడితో నగరం మొత్తం దండ కాలు జరిపాడు. తెలుగుగంగలో కొత్తగా పనులు తెచ్చుకున్న కాంట్రాక్టర్ల నుంచే ఆయనకు ఒక కోటి వరకు ముట్టిందని చెప్తున్నారు. నగరంలో సాంప్రదాయకంగా ఆనం వారికి ఎన్నికల చందాలు ఇచ్చే అంగళ్ల వారు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరొక కోటి వరకు అందజేసి నట్లున్నారు. వివేకా దగ్గర ఒక సుగుణం వుంది. ఎన్నికల చందాలను ఎన్నికలకే ఖర్చు చేయడం ఆయనకు అలవాటు. దానితో, తన అభ్యర్థులు బలహీనంగా వున్న చోట్ల ఓటుకు వెయ్యి కాకుంటే, రెండు వేల లెక్కనైనా ఇచ్చి ఓట్లు కొనుగోలు చేయమని తన అనుచరులకు ఆదేశాలు జారీ చేశాడట. దానితో ఇటు అభ్యర్థులకు, అటు ఓటర్లకు కోరినంత సొమ్ము.

మూడు గ్రాముల బంగారు కమ్మలు

వందా రెండు వందలు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసే కాలం పోయింది; ఒక్కొక్క ఓటుకు వెయ్యి, రెండు వేలు విసిరి పారేసే అభ్యర్థులు పుట్టుక వస్తున్నారు. 44 డివిజన్‌లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మార్కెట్ నాగేశ్వరరావు తన డివిజన్‌లోని ప్రతి మహిళా ఓటరుకు మూడు గ్రాముల బంగారు కమ్మలు బహుమతిగా ఇవ్వాలని నిశ్చయించాడని ప్రచారం జరుగుతున్నది. ఇందుకోసం ఆయన పెద్ద ఎత్తున కమ్మలు తయారు చేయించి పెట్టాడట. ఓటుకు బంగారుతో విలువ కట్టడం ఇదేమీ ప్రథమం కాదు. 1999 ఎన్నికలలో అల్లూరు అసెంబ్లీ నియోజక వర్గంలో ఆదాల ప్రభాకరరెడ్డి చిన్న చిన్న ముక్కు పుడకలు చేయించి పంచారు. ముక్కుపుడక కంటే కొంచెం ఎక్కువ బంగారు కలిపి, కమ్మలు ఇస్తున్నారిప్పుడు.

"నీలాపనిందతో నన్ను బాధపెట్టారు"

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ తెలుగుదేశం అభ్యర్థి కొండూరు శ్రీరాములు గురించి వ్రాస్తూ గత వారం 'జమీన్‌రైతు'లో చేసిన కొన్ని వ్యాఖ్యల పట్ల ఆయనతో పాటు, వారి కుల పెద్దలు పలువురు కూడా తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శ్రీరాములుపై గతంలో కన్నకూతురును మానభంగం చేశాడన్న కేసు నమోదైంది అని ఆ వార్తలో వ్రాశాము. ఆ ఆరోపణ అబద్ధమని; తన ప్రత్యర్థులైన సిపిఎం కార్యకర్తలు దురుద్దేశంతో చేసిన కల్పన మాత్రమేనని; తనపై అటువంటి కేసులే కాదు, అసలు ఏ కేసు కూడా ఏ పోలీస్‌స్టేషన్‌లోనూ నమోదు కాలేదని శ్రీరాములు వివరణ పంపాడు. ఈ ప్రాంతంలో 15 ఏళ్లుగా కాపురమున్న తాను ఇక్కడి ప్రజలతో కలిసిమెలిసి తిరుగుతున్నానని; వారు ఎన్నికలలో తనను గెలిపించే వాతావరణం ఏర్పడడంతో దుర్బుద్ధితో ఈ దుష్ప్రచారం చేశారు అన్నది శ్రీరాములు ఆవేదన. నిరాధారమైన నీలాపనింద వేసి తనను బాధ పెట్టారని, వెనుకబడిన తరగతులకు చెందిన తాను వృద్ధిలోకి రావడం చూసి ఓర్వలేకనే ఈ నిందలని వాపోతున్నాడు.



నెల్లూరు కార్పొరేషన్ 38వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పులిమి శైలజ.

అంతపెద్దాయన ఏడుస్తున్నాడు...

నెల్లూరు కార్పొరేషన్ 34 డివిజన్‌లో ఒక మహిళ వ్యాఖ్య ఇది. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రచారానికొచ్చి దాదాపు ఏడ్చినంత పనిచేశాడు. అమ్మా ఓటు... అక్కా ఓటు... నడవలేక పోతున్నా.. 14నెలల నుంచి మీ దగ్గరే వున్నా... ఒక్క ఓటు వేసి దయ చూపండి... అని దీనంగా అడుగుతూ ప్రచారం చేశారాయన. గొంతు బొంగురు పోయి వుండడంతో బలవంతంగా మాట్లాడవలసి రావడంతో వినే వారికి అది ఏడుపు వలె వుండింది. ఆ ఏడుపు విని మనసు కరిగిపోయిన ఒక ఆడపడుచు అందుకే అంత జాలి చూపింది ఎమ్మెల్యే మీద. ఈ ఎత్తేదో బాగున్నట్లుందే!

ప్రత్యర్థికి పాదాభివందనం

23 డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిలీప్ అక్కడి తెలుగుదేశం అభ్యర్థి వెంకటస్వామి నాయుడు శిష్యుడట; ఆ గురుత్వంతో ప్రచారం మొదలు పెట్టబోయే ముందు వెంకటస్వామి నాయుడు దగ్గరకు వెళ్లి, కాళ్లకు దండం పెట్టి ఆశీర్వాదం అడిగాడట. నాయుడు, ఆశీర్వాదంతో పాటు ఒక వెయ్యి రూపాయల చందా కూడా ఇచ్చి పంపాడట. దాన్ని చూసిన వారు ఔరా అని నోరు వెళ్లబెట్టారు. అంత కంటే విచిత్రమైన వదంతి – అసలు కాంగ్రెస్‌లో దిలీప్ పేరు ప్రతిపాదించింది వెంకటస్వామి నాయుడట. ఆదాల ప్రభాకరరెడ్డికి ఆత్మీయుడొకరిని వశ పరచుకుని, అతడి ద్వారా దిలీప్ పేరు చెప్పించాడట. ప్రభాకరరెడ్డికి రాజకీయ పరిజ్ఞానం శూన్యం. దానితో సులభంగా వారి వలలో పడిపోయి, దిలీప్‌ను అభ్యర్థిగా నిలబెట్టి పరువు పోయే పరిస్థితి తెచ్చుకున్నాడు, పాపం.

బిజెపి ఉపసంహరణలో అధ్యక్షుడి ప్రమేయం లేదు

33 డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని భానుశ్రీకి అనుకూలంగా బిజెపి అభ్యర్థిని దాసరి పద్మావతి నామినేషన్ ఉపసంహరణ వుదంతంలో జిల్లా అధ్యక్షుడికి ఎటువంటి ప్రమేయం లేదని బిజెపి జిల్లా పెద్దలందరూ కలిసి ఒక ప్రకటన పంపారు. 9తేది 'జమీన్‌రైతు' సంచికలో ఈ విషయమై చేసిన వ్యాఖ్య తమ మనసులను గాయ పరిచిందని; స్థానిక కమిటీ అజాగ్రత్తగా వుండడంతో కాంగ్రెస్ నేతలు ఆమెకు ప్రలోభాలు చూపి ఈ పని చేయించారే తప్ప ఇందులో ఏ బిజెపి నాయకుడికీ సంబంధం లేదని; ఆమెను అందుకు ప్రేరేపించడంలో సిపిఎం నేతల వత్తిడి కూడా వుందని వీరు చెప్తున్నారు.

ఈ ప్రకటనలపై సంతకాలు చేసిన బిజెపి జిల్లా పెద్దల పేర్లు చూస్తే – ఈ వార్త వారిని ఎంతగా సంకట పరిచిందో అర్థమౌతుంది. మేము వ్రాసింది నిజంగా అసత్యమే అయితే – మన్నన కోరడానికి వెనుకాడము.



షోరూమ్‌కు బిల్డింగ్

నెల్లూరు, ట్రంకురోడ్డు సెంటర్లో

Ist Floor	-	5000 చ॥ అడుగులు
IInd Floor	-	5000 చ॥ అడుగులు
IIIrd Floor	-	5000 చ॥ అడుగులు

కమర్షియల్‌గా బ్యాంకులకు, షోరూమ్‌లకు మొత్తంగా 15,000 చ॥అడుగులు లేదా విడి విడిగా కూడా (Floorwise) బాడుగకు ఇవ్వబడును.

డి.కన్నయ్య, ప్రమోటర్


సెల్: 92464 34222



AHUJA®

అహూజ కంపెని వారి P.A. సిస్టమ్స్ లైవ్ డెమాన్‌స్ట్రేషన్ సెప్టెంబర్ 25వ తేది ఆదివారం ఉ॥ 10 గం॥ నుండి 6 గం॥ వరకు టౌన్‌హాలునందు ఏర్పాటు చేయబడినది. తప్పక విచ్చేయండి.

స్టీరియో సౌండ్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు PH : 2325428



షేక్ మౌజుద్దీన్
44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

ప్రజా సేవలో లేరు మౌజుకు సాటి!









నిరంతరం ప్రజల మనిషి, ప్రజా సమస్యల కోసం పోరాడే మనిషి, పార్టీలు మార్చని మనిషి, నీతి, నిబద్ధతగల మనిషి

జనాబ్ షేక్ మౌజుద్దీన్ గారిని

నెల్లూరు కార్పొరేషన్ 44వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్‌గా గెలిపిద్దాం. డివిజన్ అభివృద్ధికి సాయపడదాం.

ఎన్నికల గుర్తు

పోలింగ్ తేది: 24.09.2005

44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.No:22/2005

మాకాని రాగయ్య.. పిటీషనర్

Vs

1).పాపాడి బాలకృష్ణారెడ్డి, 2).నెమిల్లపూరి చెంగయ్య, 3).వెలుగు వెంకయ్య, 4).వెలుగు వీరాస్వామి, 5).మాకాని గురవయ్య 6).కోటపాటి గాంధీనాయుడు, 7).నానిమేల కృష్ణయ్య, 8).చాపాల చెంగయ్య, 9).గోనపల్లి మునుస్వామి, 10).ఓడూరు వెంకట సుబ్బారెడ్డి.. రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

పై నంబరున పిటీషనరు తనను Insolventగా declare చేయమని కోరుచూ Insolvency పిటిషన్ దాఖలు చేసియున్నాడు. పై పిటిషన్‌ను తే29-09-2005దికి వాయిదా వేసి వున్నారు. ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు వున్నను తే29-09-2005దిన పైకోర్టు నందు ఉదయం గం. 10-30ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరాలను తెలుపుకొనవలసినది. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

"By Order"
G.V.S.K.Kishore
Advocate for Petitioner

గూడూరు మునిసిపాలిటీ

10వ పేజీ తరువాయి

ఓడించడానికి మీరారెడ్డి వాటంబేటి శివ కుమార్ అనే స్వతంత్రుడిని రంగంలోకి దించాడు. టిడిపి అభ్యర్థి పాలెపు హను మంతు, పాశం సునీల్ సహకారం పొందు తున్నాడు. సిద్ధయ్య నాయుడుకే గెలుపు అవకాశాలు ఎక్కువ; కానీ తేడా పది పది హేను ఓట్లకు మించనంత పోటీ వుండిక్కడ.

11 వార్డును పొత్తులో భాగంగా సిపిఎంకు ఇచ్చి; ఆ తర్వాత మళ్లీ తన అభ్యర్థిని నిలబెట్టింది కాంగ్రెస్. దానితో ఇద్దరి మధ్య చిచ్చు రేగింది. సిపిఎం అభ్యర్థి వివి రమణయ్య మంచివాడు; మాజీ కౌన్సి లర్ కూడా. ఆయనే గెలవవచ్చు. టిడిపి అభ్యర్థి పులిమి శ్రీనివాసులు గట్టి పోటీ ఇస్తు న్నాడు. 12వార్డులో ముఖాముఖి పోటీ. కాంగ్రెస్ జమళ్ల సుకన్య, టిడిపి నల్లు శశి కళ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతు న్నారు. పనబాక టిక్కెట్లలో ఇదీ ఒకటి. తుది ఫలితం టిడిపి వైపే మొగ్గు చూపే అవ కాశం వుంది.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

13 వార్డులో అభ్యర్థులు ముగ్గురూ ముస్లింలే. ముగ్గురూ వార్డులతో కానీ, ఓటర్లతో కానీ సంబంధం లేనివారే. అందువల్ల హస్తం, సైకిల్ గుర్తులతో ఓటర్‌కు దేనిమీద మోజు వుంటే వారిదే గెలుపు. కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మెహరు న్నీసా గెలుస్తుందని ఆశ పడుతున్నారు. 14 వార్డులో బిజెపి తన ఉనికి చాటుకుం టున్నది. ఇక్కడ వైశ్య ఓటర్లు ఎక్కువ. కాంగ్రెస్ అభ్యర్థి బొమ్మిని శ్రీనివాసులు వైశ్యుడు. టిడిపి అభ్యర్థి గూడూరు వెంకట రమణయ్య స్థానికేతరుడు. అందువల్ల కాంగ్రెస్ గెలువవచ్చు. గూడూరు మొత్తం మీద కాంగ్రెస్ ఖాయంగా గెలుస్తుంది అని చెప్పగలిగిన స్థానం – 15వార్డు. మనుబోలు సురేఖ నామినేషన్ వేసిన రోజే గెలిచినట్లు లెక్కలో పడింది. టిడిపి అభ్యర్థిని స్థానికు రాలు కాదు; ఆమెను ఓటర్లు పట్టించుకోవ డం లేదు. 16 వార్డులో బిజెపి అభ్యర్థి పి.శ్రీహరి పరిస్థితి మెరుగ్గా వుంది. కాం గ్రెస్ పక్షంగా తూపిలి శ్రీనివాసులు, టిడిపి తరఫున ముక్కున మురళి పోటీ చేస్తున్నారు. ఇద్దరూ వెలమ కులస్తులు; దానితో వారి ఓట్లు చీలుతున్నాయి. బిజెపి అభ్యర్థి బలిజ కులస్తుడు; ఆయనకు ఆ ఓట్లు నికరంగా పడితే గెలుపు ఆయనదే.

శ్రీధర్ పంతం నెరవేరేనా?

17 వార్డులో టౌన్ కాంగ్రెస్ అధ్య క్షుడు, నామినేషన్ల సమయంలో ఎల్లసిరి వర్గం నుంచి పనబాక వర్గంలోకి గోడ దూకిన శ్రీధర్, కాంగ్రెస్ అభ్యర్థి చిట్టింరెడ్డి కృష్ణప్రసాదరెడ్డిని ఓడించడానికి శతథా ప్రయత్నిస్తున్నాడు. టిడిపి అభ్యర్థి దువ్వూరు ప్రభాకరరెడ్డి, స్వతంత్రుడు బత్తెన మాధవ రావుల మధ్య పోటీ కేంద్రీకృతమై వుంది. గెలుపు ఎవరిదో ఊహించడం కష్టం. 18 వార్డులో టిడిపి అభ్యర్థిగా దిగిన మాజీ మునిసిపల్ వైస్‌ఛైర్మన్ పర్రి జనార్దన్ డబ్బు వెదజల్లుతున్నాడు. కాంగ్రెస్ అభ్యర్థి తాళ్లూరు శ్రీనివాసులు గతంలో ఓడి పోయిన సానుభూతితో ఓట్లు అడుగు తున్నాడు. సానుభూతి నిలిస్తే కాంగ్రెస్ గెలుస్తుంది; డబ్బు పనిచేస్తే టిడిపి విజ యం సాధిస్తుంది. 19 వార్డులో కూడా సానుభూతి పని చేస్తున్నది. గతంలో కౌన్సిలర్‌గా పోటీచేసి ఓడిపోయిన దాసరి వెంకటేశ్వర్లు ఈసారి తన భార్య సుప్రజను గెలిపించమని ప్రాధేయపడుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే పరసారత్నం సిఫార్సు చీటీతో టిడిపి టిక్కెట్ తెచ్చుకున్న ముట్టు రాధ పెద్దగా పోటీలో నిలువలేక పోతున్నది.

యాదవ కులంలో ముసలం

యాదవ కులంలో ముసలం అన్న ట్లుగా వుంది 20 వార్డు పరిస్థితి. కాంగ్రెస్ అభ్యర్థి బొలిగర్ల సుధాకర్, టిడిపి అభ్యర్థి వీరుబోయిన వెంకటేశ్వర్లు, స్వతంత్రుడు వీరుబోయిన గోపాలకృష్ణ యాదవ్‌లు ఒకే ఇంటికి చెందినవారు. దాయాదుల పిల్లలు. ఎవరు గెలిచినా వారి ఇంట్లోనే వుండి పోతుందన్న మాట కౌన్సిలర్ పదవి. కాం గ్రెస్‌కే ఛాన్స్ అంటున్నారు. 21 వార్డులో కూడా కాంగ్రెస్ పరిస్థితి మెరుగ్గా వుంది. అభ్యర్థిని చల్లా శిరీష భర్త, మామ గతంలో కౌన్సిలర్లుగా పనిచేసిన వారే. ఆ అను భవం వారిని ఓటర్లను ఆకట్టుకోవడానికి వుపయోగ పడుతున్నది. టిడిపి అభ్యర్థిని యారం మంజులకు టిక్కెట్ అయితే ఇచ్చారు కానీ, ప్రచారం చేయడం మరిచి పోయారు. ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ తిరుగుతున్నారామె.

22 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి నామినేషన్ వేసి చందాలు దండుకుని, ప్రచారం వదిలేసి వెళ్లడం అలవాటట. అటువంటి వాడికి మేమెందుకు ఓటు వేస్తాము అంటున్నారు జనం. దానితో ఆ ఓట్లను ఆకర్షించడానికి స్వతంత్రురాలు జి.ఇంద్రాణి నానాపాట్లు పడుతుంది. టిడిపి అభ్యర్థి చల్లా వెంకటసుబ్బయ్య డబ్బు ధారాళంగా ఖర్చు పెడుతున్నాడు. గెలుపు ఊహించడం కష్టం. 23 వార్డులో మీరారెడ్డి సోదరుడు పోటీ చేస్తున్నాడు. టిక్కెట్ల పంపకం సమయంలో అర్ధరాత్రి రెండు గంటల వరకు గాంధీభవన్‌లోనే కూర్చొని, పిసిసి అధ్యక్షుడిని పోరు పెట్టి మరీ టిక్కెట్ తెచ్చింది మాజీ ఛైర్మన్ కల్పలత. ఇక్కడ గెలవకుంటే వారి ప్రతిష్ఠ మంటకలిసినట్లే. టిడిపి ఎందువల్లనో ఈ జనరల్ స్థానంలో ఒక ఎస్సీ అభ్యర్థిని నిలబెట్టింది. మీరా రెడ్డితో ఏదైనా లోపాయికారీ అవగాహన వుందేమో తెలియదు. 24 వార్డులో టిడిపి అభ్యర్థిని కె.ప్రసన్న పట్ల స్థానిక తెలుగు దేశం కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేసి, తిరుగుబాటు చేస్తున్నారు. అది కాంగ్రెస్ అభ్యర్థిని దేవరకొండ ఈశ్వరమ్మకు లాభం చేకూరుస్తున్నది. ఎల్లసిరి గోపాలరెడ్డి ప్రతి ష్ఠతో ముడిపడిన వార్డు ఇది.

బ్యాలెట్‌లో హస్తం మాయం

25 వార్డు బ్యాలెట్ పత్రంలో హస్తం గుర్తు లేకుండా పోయింది. స్వతంత్రు రాలిగా పోటీ చేస్తున్న పి.రాజ్యలక్ష్మికి కాం గ్రెస్ సహకారం అందజేస్తున్నది. గూడూరు మునిసిపల్ రాజకీయాలలో తలపండిన అనుభవజ్ఞుడు కోడూరు శ్రీనివాసులురెడ్డి పలుకుబడి వున్న వార్డు ఇది. ఆయన తరఫున టిడిపి అభ్యర్థినిగా వి.ప్రసూనమ్మ పోటీ పడుతున్నది. ఆమెనెట్లైనా గెలిపిం చాలన్నది శీనయ్య పంతం. ఎన్నికల రాజకీయాలలో శీనయ్య అఖండుడు; అనుకున్నది సాధిస్తాడు. 26 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పూల చంద్రశేఖర్ వున్నా లేనట్లే లెక్క. బిజెపి అభ్యర్థి బిల్లు చెంచు రామయ్య, టిడిపి అభ్యర్థి కావలి హరి బాబుల మధ్యనే పోటీ. బిజెపి వైపే తూగు తున్నది త్రాసు – ఇప్పటి వరకు. 27 వార్డులో టిడిపి.నుంచి చివరి నిమిషంలో వలస వచ్చిన నూనె వెంకటేశ్వర్లుకు టిక్కెట్ ఇచ్చింది కాంగ్రెస్. టిడిపి అభ్యర్థి శీనగం పాటి చెంచయ్య రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి; రాజకీయాలు బొత్తిగా తెలియవు. కాంగ్రెస్ ఏదో ఒక రకంగా బయట పడవచ్చు. 28 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దట్టం వెంక య్యను ఓడించడానికి ఒక స్వతంత్రుడిని పెట్టాడు మీరారెడ్డి. తెలుగుదేశం తరఫున నిలబడిన గాయం వెంకట రమణయ్యను గెలిపించడానికి కోడూరు శీనయ్య, పాశం సునీల్ ఇద్దరూ కలిసి కష్టపడుతున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు తేడా అదే.

29వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని దేగ పూడి సరోజనమ్మకు గెలుపు అవకాశాలు బాగా వున్నాయి. 30వార్డులో టిడిపి అభ్య ర్థిని చేశెట్టి జమునారాణి గెలుపు ఖాయం అని చెప్పవచ్చు. ఆమెను తెలుగుదేశం పార్టీ తమ ఛైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేయ వచ్చునని చెప్తున్నారు. 31వార్డులో కాం గ్రెస్, టిడిపిల మధ్య తీవ్రమైన పోటీ జరుగుతున్నది. 32వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మండి శ్రీనివాసులు రెడ్డి పరిస్థితి మెరుగ్గా వుంది. 33 వార్డు డిసిసి అధ్య క్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి ఇల్లు వుండే వార్డు. అందువల్ల ఎట్లైనా కాంగ్రెస్ అభ్య ర్థిని గెలిపించుకోక తప్పదు.

వరి విత్తనములు

నా వద్ద **J.K. 104, NLR 34449, B.P.T. 5204** వరి విత్తనములు మేలైనవి దొరుకును. మరియు వర్మీ కంపోస్టు **1Kg** ప్యాకెట్లలో లభించును.

వివరములకు

వాడా వేణుగోపాలరెడ్డి

ముత్తుకూరు

ఫోను : 2377554, 2377354.

పడవల సుధాకర్ గెలుపు - ప్రగతికి మలుపు



పడవల సుధాకర్

45వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి

కూడూ, గూడులేని పేదలకు


పడవల నాయకత్వం వరప్రసాదం

అభివృద్ధికి ఆయనొక నిర్వచనం

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపం

శ్రీ పడవల సుధాకర్ గారి

గెలుపు నెల్లూరు కార్పొరేషన్ 45వ డివిజన్ ప్రగతికి మలుపు.



పోలింగ్ తేది:

24.09.2005

45వ డివిజన్ పడవల సుధాకర్ మిత్ర మండలి

ఓడ గుర్తుకే మన ఓటు

పీనబాక, మీరారెడ్డి కాంగ్రెస్ పాడి కుండను పీగలకొట్టారు!

గూడూరు మునిసిపాలిటీలో అయోమయం నెలకొని వున్నదని గత వారం వ్రాశాము; ఈ వారానికి కూడా అదే పరిస్థితి. కాంగ్రెస్ పార్టీని చక్కదిద్దడానికి నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాను స్వయంగా మూడు రోజుల పాటు వాకాడులో మకాం పెట్టి, సంబంధిత కాంగ్రెస్ వాదులందరినీ పిలిపించుకుని, బుజ్జగించారు. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించి, ప్రతి వార్డులో సునిశితంగా పరిశీలింప చేసి, దారి తప్పినట్లు కన్పడితే గాటిలో పెట్టమని పురమాయించాడు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి, డిప అధ్యక్షుడు చెంచలబాబు యాదవ్ వంటివారిని శీనయ్యకు తోడుగా పెట్టాడు. వీరి ముగ్గురిలో ఏ ఒక్కరు ఒక్క పూట గూడూరులో కన్పడక పోయినా సతాయించి పారేస్తున్నాడు. కొయ్య గుర్రాన్ని ఎంత కదిలించినా కదలనట్లే, ఇన్ని చేసినా గూడూరు కాంగ్రెస్ గాటిలో పడడం లేదు.

టిక్కెట్ల దగ్గరే చిడి మొదలైంది. కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, కోడూరు మీరారెడ్డి, ఆనం సోదరులు టిక్కెట్ల పంపకంలో వేలు పెట్టి నానా భ్రష్టు పట్టించారు. ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులను మాయ చేసి ఒకటికి 12 బిఫారాలైతే తెచ్చుకున్నారు కానీ, వాటిని సద్వినియోగం చేసుకోలేక పోయారు. పార్టీ గెలుపు అనే లక్ష్యం లేకుండా తమ పలుకుబడి నిరూపించుకోవడం కోసమే ఈ పెత్తనం చేయడం వల్ల పార్టీ నష్టపోయింది. మరొక ప్రక్కదిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి నిర్ణయించిన అభ్యర్థులను ఓడగొట్టడానికి చాలా చోట్ల తిరుగుబాటు అభ్యర్థులను నిలిపారు. పనబాక లక్ష్మి ఒక వైపు, మీరారెడ్డి మరొక వైపు పోటీలు పడి తిరుగుబాటు అభ్యర్థిత్వాలను రెచ్చగొట్టడంతో మొత్తం టౌన్ మీద వరిస్థితి గందరగోళంగా తయారైంది. కాంగ్రెస్ సులభంగా గెలిచే చోట్ల కూడా చేజేతులా తెలుగుదేశం పరం చేస్తున్నారు. గోపాలరెడ్డికి కూడా ఇన్నేళ్లు పార్టీ పెత్తనం చేసినా సంయమనం, సామరస్య పోకడలు లేవు. ఎన్నికల వరకు ఎట్లనో సర్దుకపోయి గట్టెక్కుదామన్న ఆలోచనే వుండదు ఆయనకు. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నది గోపాలరెడ్డి సిద్ధాంతం.

ఈ అష్టావక్ర పోకడల మధ్య నలిగిపోతున్న కాంగ్రెస్ పార్టీని గెలుపు గుర్రం ఎక్కించడం జనార్దనరెడ్డి గారికి తలకు మించిన పని అవుతున్నది. అయినా సరే వదిలి పెట్టడం లేదాయన. పనబాక లక్ష్మి గారు సంకుచిత మనస్తత్వంతో వ్యవహరించి, తనకంటూ ఒక వర్గం వుండాలని అనవసర పంతం పట్టి అభ్యర్థిత్వ నిర్ణయాన్ని ఇంత గందరగోళ పరచకుండా వుంటే కాంగ్రెస్ పరువుతో కూడిన ఫలితాన్ని సాధించి వుండేది. ఆమెలో ఎందువల్లనో ఆ విశాల దృక్పథం ఇసుమంతైనా లేదు. తన పెత్తనం నడుస్తున్నది అని నిరూపించుకోవడానికి గూడూరులో కాంగ్రెస్ పార్టీని బలిపెట్టారామె. దానితో తానూ నష్టపోతున్నానన్న స్పృహ ఆమెలో లేకపోవడం దురదృష్టకరం. ఇంత ఆగం చేసి, అంతగా హరం పట్టి టిక్కెట్లు తెచ్చుకున్నప్పుడు, అదే పద్ధతులతో గూడూరులో కూర్చొని, కనీసం తన అభ్యర్థులను గెలిపించడానికైనా కష్టపడి పనిచేసి వుండాలి. కానీ బిఫారాలతో వచ్చిన ఆమె, మళ్లీ పిసిసి అధ్యక్షుడు కేశవరావు రోడ్‌షోలో మాత్రమే కన్పడింది.

గూడూరు మునిసిపాలిటీ ఎన్నికల సమీక్ష

తెలుగుదేశం పార్టీ మాత్రం నిశ్శబ్దంగా తన పని తాను చేసుక పోతున్నది. వారిలోనూ కొన్ని లుకలుకలు వున్నప్పటికీ అవి బయట పడకుండా, వాటి వల్ల పార్టీ అవకాశాలు సన్నగిల్లకుండా జాగ్రత్త పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మార్గదర్శకత్వంలో నడుస్తున్నది వారి ప్రచార పర్వం.

తొలి బోణీ దేశందే!

మాజీ ఛేర్మన్ పాశం సునీల్‌కుమార్ మద్దతు పుష్కలంగా వున్న 1వార్డు తెలుగుదేశం అభ్యర్థిని దానం అన్నపూర్ణమ్మ – కాంగ్రెస్ అభ్యర్థిని నూతలపాటి పెంచలమ్మను అధిగమించి ముందుకు వెళ్లిపోయింది. మాజీ కౌన్సిలర్ కస్తూరి గురవయ్యకు సమీప బంధువు ఆమె. ఆయన కున్న మంచి పేరు అదనపు అర్హత. రెండవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కోసూరు రాజగోపాల్ ఓట్లను ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు చీల్చి చెండాడుతున్నారు; టిడిపి అభ్యర్థి చేవెళ్ల లక్ష్మయ్య పని సుకరం చేస్తున్నారు.

పనబాక ప్రతినిధులకు కష్టాలు

పనబాక లక్ష్మి ప్రతినిధిగా 3వార్డులో బరిలోకి దిగిన వాకాటి శ్రీధర్ రెడ్డిని మాజీ ఛేర్మన్ కొట్టు ఉదయకుమార్ స్వతంత్ర అభ్యర్థిత్వంతో చీకాకు పరుస్తున్నాడు. దానితో టిడిపి అభ్యర్థి మైనంపాటి మోహన్ పరిస్థితి సుకరంగా వుంది. 4 వార్డులో పనబాక లక్ష్మి తరపున కాంగ్రెస్ టిక్కెట్ తీసుకున్న కత్తి జయరామయ్య అనాథ వలె మిగిలిపోయాడు. టిక్కెట్ ఇవ్వడం తప్ప, మరే సహాయం చేయలేదు కేంద్రమంత్రి. ఆమె మనిషి అని మరెవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇక్కడ టిడిపి అభ్యర్థి తలపల నాగేశ్వరరావు పరిస్థితి కూడా అట్లనే వుంది. వీరిద్దరి బలహీనత స్వతంత్ర అభ్యర్థి మానికల రమణయ్యకు అనుకూలిస్తున్నది. 5వార్డులో తిరుగుబాటు బెడద తెలుగుదేశాన్ని ఇబ్బంది పెడుతున్నది. దానితో వారి అభ్యర్థిని నాసిన గంగాభవాని వెనుకబడిపోయి, కాంగ్రెస్ అభ్యర్థిని తంగిశెట్టి ప్రసన్న గౌరి ముందుకు వస్తున్నది. 6వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గూడూరు రమణయ్య తెరమరుగై; కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి వేల్పుల దాసు ఓటర్లను ఆకర్షిస్తున్నాడు. ఆయనకు, టిడిపి అభ్యర్థి గోవిందుల మధ్యనే పోటీ జరుగుతున్నది. అరుంధతీయులు ఎక్కువగా వున్న వార్డు ఇది. వారి మొగ్గు సహజంగా తెలుగుదేశం వైపు వుంటుంది కాబట్టి, ఫలితమూ అటే వుండవచ్చు. 7 వార్డులో సిపిఎం పోటీ చేస్తున్నది. పోటీ నామకార్థం. నిజమైన ప్రత్యర్థులుగా టిడిపికి చెందిన పి.రాజ్యలక్ష్మి స్వతంత్రురాలు పి.శివరంజనిల మధ్య సదుస్తున్నది.

పాశం ప్రతిష్ట నిలిచేనా?

పాశం సునీల్‌కుమార్ ప్రతిష్టతో ముడిపడిన వార్డు ఇది. అందువల్ల గెలుపు అటే వుండవచ్చు. 8 వార్డులో డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి ముఖ్య అనుచరుడు దగ్గుమాల సురేంద్రబాబు పోటీ చేస్తున్నాడు. అతడి మీద గతంలో ఓడిపోయాడన్న సానుభూతి వుంది. అది పనిచేస్తే – తెలుగుదేశం పుచ్చలపల్లి వెంకటేశ్వర్లును ఢీకొనడం సులభం అవుతుంది. లేకుంటే ఫలితం చెప్పడం కష్టం. 9 వార్డు కూడా పాత్ర కేటాయింపులో సిపిఎంకు దక్కింది. వారి అభ్యర్థి ఎంబెట్టి చంద్రయ్య మాజీ కౌన్సిలరు; మంచి పేరు తెచ్చుకున్నవాడు. మీరారెడ్డి ఇక్కడ మాజీ మునిసిపల్ ఛేర్మన్ పోలిపాటి మస్తానయ్యను నిలబెట్టాడు. అయితే ఆయనది తిరిగే ఓపికలేని వృద్ధాప్యం. అనవసర శ్రమ. తెలుగుదేశం అభ్యర్థి పామంజి ధర్మయ్య గట్టి పోటీ ఇస్తున్నాడు. చివరకు సిపిఎందే గెలుపు కావచ్చు.

సిద్ధయ్యనాయుడికి గెలుపు అవకాశాలు

10వార్డులో త్రిముఖ పోటీ. గూడూరు తొలి మునిసిపల్ ఛేర్మన్ పసుపులేటి సిద్ధయ్య నాయుడు గారి మనుమడు కాంగ్రెస్ తరపున నిలబడ్డాడు. తాత పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నాడు. ఆయన్ను

తరువ 9వ పేజీలో



ఉత్తరక్రియలు

స్వర్గీయ పి.వి.సుబ్బారెడ్డి గారి
(మాజీ మున్సిపల్ ఛేర్మన్)
ధర్మపత్ని
శ్రీమతి పులిం నారాయణమ్మ గారు

16.09.2005న స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

శ్రీమతి పులిం నారాయణమ్మ గారు

పెద్దకర్మ : 28.09.2005 బుధవారం నెల్లూరు బాలాజీనగర్‌లోని వారి స్వగృహము నందు జరుపబడును. కావున బంధు మిత్రులకు తెలియజేస్తున్నాము.

కుటుంబ సభ్యులు ఫోన్: 0861-2344130



శ్రద్ధాంజలి

పూజ్యులు మా బావగారైన
శ్రీ బద్రి కృష్ణయ్య గారు, Retd.D.E.E

6.09.2005తేది మంగళవారం స్వర్గస్థులైనారు. వారి ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ బద్రి కృష్ణయ్య గారు,
Retd.D.E.E
అదిత్య నగర్, నెల్లూరు

ధనుంజయ - డా॥ చంద్రసేన
అమృత్, శ్రియ

సింహపురి స్కానింగ్ సెంటర్,
మూడు హాళ్ల వీధి, పాగతోట, నెల్లూరు

సైకిల్ గుర్తుకు ఓటేద్దాం – శ్రీధర్‌రెడ్డిని గెలిపిద్దాం!



కోమిట్ల బస్ సర్వీస్ అధినేత డా॥ కోమిట్ల సత్యనారాయణారెడ్డితో
మంగలపూడి శ్రీధర్‌రెడ్డి
27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి



స్వర్గీయ ఎన్టీరామారావు



శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

రాజకీయాల్లో సచ్ఛీలత, ప్రజా సేవలో నిస్వార్థత
కాగడా పెట్టి వెదికినా కనిపించని ఈ కాలంలో
శ్రీ మంగలపూడి శ్రీధర్‌రెడ్డి
రాజకీయ ప్రవేశం – మనందరికీ ఆశాకిరణం.



27వ డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి 'కోమిట్ల' గెలుపు – మలుపు తిప్పుతుంది.

ఇదే మన ఎన్నికల గుర్తు

27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు
పోలింగ్ తేది: 24.09.2005

కావలి రాజకీయం

కవ పేజీ తొరవ

లాభనష్టాలు సరిసమానంగా వున్నాయి. పోటీ తీవ్రంగా వుంది. కొద్దిగా కాంగ్రెస్ వైపు మొగ్గు ఈ వార్డులో కనపడుతుంది.

13వార్డు (జనరల్ మహిళ)

కొత్త వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చెన్నమ్మకు ఇండిపెండెంట్ సహకారం అందిస్తోంది. అభ్యర్థులు ఇద్దరూ కొత్తవారు. ఎవరికీ తెలియనివారు. స్థానిక నాయకులు ఎవరూ లేకపోవడం ఒక లోపం. ఎమ్మీ, ఎమ్మెల్యేల పర్యటన కలిసి వస్తే, కాంగ్రెస్ విజయం సాధిస్తుంది. ధనం కూడా ప్రధానం కాదు. ప్రచారానికి మనుషులు లేరు.

14 వార్డు (జనరల్)

గత ఎన్నికల నుంచి బిజెపి అభ్యర్థి భాస్కరరావు అందరితో కలిసి వుండటం, ఎండాకాలంలో స్వంత ట్రాక్టరుతో నీళ్ల పోయడం లాభించింది. ప్రజలతో మంచి సంబంధాలు కల్గిన కాంగ్రెస్ అభ్యర్థి చిన్నయ్య వద్ద ధనం లేకపోవడంతో వెనుకబడి పోయారు. బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశం వున్న వార్డు ఇది.

15వార్డు (ఎస్‌సి మహిళ)

ఎస్‌సి మహిళా వార్డు కావడంతో ఎవరికీ పట్టడం లేదు. కాపులు, ముస్లింల ఓట్లున్నాయి. ఇద్దరూ కాంగ్రెస్‌ను అనుసరించేవారు. కాబట్టి ఈసారి కూడా కాంగ్రెస్ గెలవవచ్చు.

16 వార్డు (జనరల్)

రిటైర్ ఎమ్మార్వో బాలకృష్ణారెడ్డి వంటేరు ప్యానల్‌లో నుంచి పోటీ చేస్తున్నారు. పార్టీలకతీతంగా ఏదో ఒక సామాజిక కార్యక్రమంలో ఆయన వుంటూ వస్తున్నారు. అదే తనకు విజయం చేకూరుస్తుందని ఆయన భావిస్తున్నారు. వార్డులో ముస్లింలు, ఇతర బలహీన వర్గాల వారు అనాదిగా కాంగ్రెస్ వైపే. ఈ రిటైర్ ఎమ్మార్వోను ఏం చేస్తారో చూడాలి.

17వార్డు (బిసి మహిళ)

గ్రంథి యానాది శెట్టికి మంచి పట్టున్న వార్డు. సిపిఎంకు కేటాయించారు. జిల్లాలోని సిపిఎం నాయకులు వచ్చి వాలిపోయారు. స్థానికంగా మంచి వ్యక్తిగా పేరున్న సిపిఎం కార్యకర్త భార్య సుశీలమ్మకు ఇవ్వడం మంచి పరిణామం. ముస్లింలు, ఎస్‌సిలు ఎక్కువ. ధనానికిలోటు చేయకుంటే సిపిఎం గెలవవచ్చు.

18వార్డు (జనరల్)

గ్రంథి కార్యదర్శి రాజశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ధనం లేకపోవడం పెద్ద మైనస్. వంటేరు ప్యానల్ అభ్యర్థిగా రాజశేఖర్‌రెడ్డి బరిలో వున్నారు. అన్ని కులాలున్న వార్డు కావడంతో, కేవలం వ్యక్తిగత పరిచయాలు, స్నేహ బంధాలు కీలకం కానున్నాయి. వంటేరు అభ్యర్థి ప్రభావం పెద్దగా లేదు. గ్రంథి పూర్తి మద్దతు ఇస్తే ఇక్కడ కాంగ్రెస్ కష్టపడి గెలవవచ్చు.

19వార్డు (ఎస్‌సి జనరల్)

పలు నేరారోపణలు ఎదుర్కొని, ఏవీ రుజువు కాక బయట పడిన వ్యక్తులు ఇక్కడ పోటీలో వున్నారు. దేశం, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరిదీ ఇదే స్థితి. సోదిదురుసు దేశం అభ్యర్థికి బలహీనం. స్నేహభావం కాంగ్రెస్ అభ్యర్థికి బలం. అయితే డబ్బు కీలకమైన ఈ వార్డులో ఎవరు డబ్బు ఖర్చు చేస్తే వారిదే విజయం.

20వార్డు (జనరల్ మహిళ)

వంటేరు అభ్యర్థిగా పాత కౌన్సిలర్ సయ్యదున్నీసా తిరిగి పోటీలో వున్నారు. వార్డులో ఎక్కువ పనులు చేసిన దేశం కౌన్సిలర్‌గా పేరుంది. ఎస్‌సి కార్పొరేషన్ ఛేర్మన్ విల్సన్ సతీమణి హేమావతికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడం వల్ల ఆ పార్టీ చేజేతులా ఈ సీటును పోగొట్టుకుంది.

21వార్డు (జనరల్)

సిట్టింగ్ కాంగ్రెస్ అభ్యర్థి నున్నా వెంకట్రావు కొంత వ్యతిరేకత ఎదుర్కొంటున్నప్పటికీ, దానిని అందిపుచ్చుకునే స్థితిలో దేశం అభ్యర్థి అమరా శ్రీను లేదు. దీనితో తిరిగి కాంగ్రెస్ ఈ వార్డును నిలబెట్టుకోనుంది. ఇండిపెండెంట్‌గా వున్న క్రైస్తవ అభ్యర్థి భారీగా ఓట్లు చీలిస్తే కష్టం.

22వార్డు (జనరల్)

దేశం ఛేర్మన్ అభ్యర్థి డా॥ ప్రభాకర్ నాయుడు రంగంలో వున్నారు. ఆయనకు ఈ వార్డు కొత్త. కలిగిరి దేశం నాయకుడు జొన్నలగడ్డ రామానాయుడు డాక్టరుకు సాయం చేస్తున్నారు. కలిగిరి కాంగ్రెస్ నేత, మండల పరిషత్ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస కిరణ్‌కు పూర్తి సాయం అందిస్తున్నారు. ఒకరకంగా కలిగిరి నాయకులకు ఇక్కడ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి పాఠశాల వుంది. దీనితో పరిచయాలున్నాయి. డాక్టరు తనను చూసి ఓటెయ్యమంటున్నారు. కాని ఇక్కడ ఓటరు నాడి అంతుపట్టడం లేదు.

23వార్డు (జనరల్ మహిళ)

వంటేరు ఆశలు పెట్టుకున్న వార్డు ఇది. ఉద్యోగస్థులు ఎక్కువ. పాడుపడిపోయిన మునిసిపల్ పార్కును అత్యంత సుందరంగా స్వంత ఖర్చుతో అభివృద్ధి చేశారు. అదేవిధంగా వార్డును ఇంకా అభివృద్ధి పరుస్తామంటున్నారు. అయితే దివరి వరకు ఫలితం చెప్పడం కష్టం.

24వార్డు (బిసి మహిళ)

గత కాంగ్రెస్ కౌన్సిలర్ సరిగా పని చేయని కారణంగా, ఈ దఫా ప్రభావం కన్పడుతోంది. కాపులు ఎక్కువ. అయితే వీరు అనాదిగా కాంగ్రెస్ వైపున్నారు. ఫలితం చెప్పడం కష్టం.

25వార్డు (జనరల్)

వివిధ కారణాల వల్ల ఇక్కడ అనూహ్యంగా దేశం గెలుస్తోంది. కాంగ్రెస్ వార్డుగా పేరుగాంచిన ఇక్కడ వున్నట్టుండి పరిస్థితి తారుమారయ్యింది. ఇక్కడ దేశం అభ్యర్థి విజయకుమార్‌కు విపరీతమైన సానుభూతి వుండటం, కమ్మ కులస్థులు, క్రైస్తవులు, క్రైస్తవ అభ్యర్థి, దేశం అభ్యర్థికి సహకారం అందించడం వల్ల దేశం గెలుపు ఇక్కడ తథ్యం.

26వార్డు (జనరల్)

కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నాగేశ్వరరావు దేశం టిక్కెట్‌పై పోటీ చేస్తున్నాడు. గెలుపు అవకాశం వున్నప్పటికీ, ఇతనికి వ్యక్తిగతంగా సరైన గుర్తింపు లేకపోవడం, ప్రచార లోపం బలహీన పరుస్తున్నాయి.

27వార్డు (జనరల్)

కాంగ్రెస్ పైకారికి నాయకుడు అరవ బాల్ది వార్డు ఇది. కాంగ్రెస్ నాయకులపై కోపంతో పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఇంతవరకు ఎక్కడా బయట పడలేదు. సహకారం అందిస్తే కాంగ్రెస్‌కు గెలుపు. లేదంటే దేశంకు గెలుపు.

28వార్డు (ఎస్‌టి జనరల్)

గ్రంథి యానాదిశెట్టితో పాటు డబ్బు ప్రధానం. రెండూ కలిస్తే కాంగ్రెస్‌కు గెలుపు.

29వార్డు (బిసి మహిళ)

పోటీ తీవ్రంగా వుంది. పద్మశాలి కులస్థులు ఎక్కువ. అభ్యర్థులు అందరూ పద్మశాలే. వైశ్యులు కొద్ది మంది, ఇతరులు కొద్ది మంది కలిసి కీలకం కానున్నారు. ముస్లిం ఓట్లున్నాయి. పోటీలో వున్న వారంతా పద్మశాలే. వైశ్యులలో బిజెపికి ఓట్లున్నాయి. గత కౌన్సిల్‌లోని కాంగ్రెస్ అభ్యర్థికి సరైన పట్టు లేదు. పోటీ దేశం, బిజెపిల మధ్య వుండనుంది. డబ్బు ప్రధానం కానుంది.

30వార్డు (జనరల్)

దేశం రెబల్, ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా రాత్రికి రాత్రే మారిపోయారు. మంది పనిమంతులుగా పేరున్న సిట్టింగ్ దేశం అభ్యర్థి జ్వాలా సుబ్రహ్మణ్యంను ఓడించడానికి టక్కుటమార విద్యలు ప్రయోగిస్తున్నారు. రెండు పార్టీలు పట్టుదలకు పోవడంతో ఎన్నికరంగులమయంగా మారింది. వ్యాపార రంగాన్ని వదలి బుల్లి తెరతో యాక్షన్ చేస్తున్న టంగుటూరి రామకృష్ణ రంగంలోకిదిగి కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బరాయుడు గుప్తకు ప్రచారం నిర్వహించారు.

తొరవ 15వ పేజీలో

CAMPUS JOB FAIR 2005

On 5th & 6th OCTOBER 2005

at NBKR Institute of Science & Technology

Vidyanagar - 524413, Nellore Dt. A.P.

in Association with PRIYANKA JANA SEVA SAMSTHAN

60 COMPANIES 6000 JOBS

★ IT/ITES & Pharma
Bio Tech / Medical
Transcription / MT
Medical Billing
★ BANKS
★ NBFC's
★ INSURANCE
★ FMCG
Consumer Durables
★ Telecom Service Providers
&
Retailing out let Chains

Eligibility

Graduates / PG's / MBA's / MCA's / BE's, B. Tech's

Of Nellore / Chittore / Prakasam Dist (Any University)

Organised by :

NBKR IST VIDYANAGAR


PRIYANKA JANA SEVA SAMSTAN VAKADU

Contact for registration

Your College or NBKR IST office Immediatly

Cell : 99481 40680





నెల్లూరు కార్పొరేషన్‌లోని ఆరు, ఏడు డివిజన్ల కాంగ్రెస్ అభ్యర్థులు ధన, లక్ష్మీనారాయణలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.



నెల్లూరు కార్పొరేషన్ 36వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి మెట్టు సురేష్.



నెల్లూరు ఖుద్దూస్ నగర్‌లో ప్రచారం చేస్తున్న 44వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మౌజుద్దీన్.



నెల్లూరు కార్పొరేషన్ 39వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి జరీనా సుల్తానా.

'ఖాదిక' దోషం!

షానవాజ్‌బేగం నెల్లూరు

* *ఒకరి యింటి వెనుక మరొకరు గృహ నిర్మాణం చేయవచ్చునా?*

ఇట్టి చేయడం వల్ల 'దొడ్డి' ద్వారం నుంచి వెనుక ఇల్లు కనబడుతుంది. దీన్ని 'ఖాదిక దోషం' అంటారు. 'అపరాజ పృచ్ఛ' వాస్తు గ్రంథం ఈ విధానాన్ని విమర్శించింది.

కె.నారాయణరెడ్డి కావలి

* *పుట్టిన తేది, చేతి ముద్రలు పంపుతున్నాను. ఎలక్షన్లలో గెలుస్తానా?*

మీకు రాహు కేతు గ్రహాలు వ్యతిరేక స్థానంలో వున్నాయి. గెలుపు అసాధ్యం.

జి.నారసింహాచార్య సూళ్లూరుపేట

* *కోర్టు వ్యాజ్యాలు ఒక పట్టాన తెగడం లేదు. ఈ సమస్య నుంచి గట్టెక్కేదెలా?*

మీకు 'కుజస్థానం' నీచస్థితిలో వుంది. గురువు స్నేహ పరిధిలోకి రాలేదు. పైగా వాయువ్యంలో సెప్టిక్ ట్యాంకు వుంది. సమస్యల నుంచి గట్టెక్కడానికి డిసెంబరు పూర్తి కావాలి.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 2338159

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

డి.కె.ఆర్. కావలి

* *పూర్తి వివరాలు పంపిస్తున్నాను. ఈ సారి ఎన్నికల్లో గెలువగలనా?*

గురువు స్నేహ స్థానంలో వున్నాడు. బుధుడూ అనుకూలమే. మీరు 'ముత్యం' ధరించండి. విజయం లభిస్తుంది.

జి.కరుణాకరరెడ్డి నాయుడుపేట

* *వాస్తు దోషాలుంటే ముందు తరాన్ని వదిలి రెండో తరాన్ని ఎందుకు పీడిస్తాయి?*

వాస్తు దోషాలు గృహ నిర్మాణం తర్వాత 40 రోజులకు ప్రారంభమవుతాయి. మీరు విన్నది నిజం కాదు.

వై.శైలజారాణి గూడూరు

* *వాస్తు, జ్యోతిషం ఎలా ప్రభావాన్ని చూపిస్తాయి?*

మనపై రెండూ సరి సమానంగా పనిచేస్తాయి. అయితే జ్యోతిష ప్రభావం వల్ల వాస్తు ప్రభావం తగ్గినట్లు కనిపిస్తుందంతే!

ఎన్.గిరిజారెడ్డి చిత్తూరు


* *వాస్తు 'రిజిస్టరు' అయిన వారిపైనా ప్రభావాన్ని చూపిస్తుందా?*

కుటుంబ సభ్యులందరి పైనా 'వాస్తు' ప్రభావం వుంటుంది. అయితే యజమానులైన భార్యా భర్తలపై ప్రభావం ఎక్కువ.

వై.వి.జానకి చెన్నై

* *ఇంట్లో చాలా మార్పులు చేయాలి. అత్యవసరమేమిటో వివరిస్తారా? ప్లాను పంపిస్తున్నాను.*

నైరుతి సెప్టిక్ ట్యాంకు వెంటనే తొలగించండి. వంటగది ఈశాన్యంలోని వాష్ బేసిన్ తీసివేయండి. వాయువ్యం ద్వారాలు తీసి ఈశాన్య ద్వారాలు ఏర్పరుచుకోండి. శుభం కలుగుతుంది.



నెల్లూరు కార్పొరేషన్ 10వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న సిపిఐ అభ్యర్థి డాక్టర్ సుధాకర్, విజయలక్ష్మి దంపతులు.



నెల్లూరు కార్పొరేషన్ 24వ డివిజన్‌లో సిపిఎం పార్టీ తరపున ప్రచారం చేస్తున్న పాటల శీనయ్య ప్రక్కన ఆ పార్టీ అభ్యర్థిని షాహీనా.



నెల్లూరు కార్పొరేషన్ 34వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు.



నెల్లూరు కార్పొరేషన్ 34వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి నూనె మల్లికార్జున యాదవ్.

సెక్స్ ట్రెండ్ మారకపోదు

అందం చందంలో ఏ ఇతర తారలకు తీసిపోని దియా మీర్జాకు ఎంత యత్నించినా సరైన గుర్తింపు రావడం లేదు. అయినా అది తననేమీ బాధించడం లేదని చెప్పుకుంటూనే చిత్ర పరిశ్రమపై విసుర్లు విసురుతుందామె. ప్రతిభావంతుల్నీ, బాగా కష్టపడి పనిచేసే వాళ్లనీ సినీ పరిశ్రమ గుర్తించదు. ఒక్కోసారి

దియా ఆశాభావం

బాలీవుడ్ పిచ్చిదనీ, నాలాంటి వాళ్లకు దానివల్ల ఉపయోగమేమీ వుండదనీ అనిపిస్తుంటుంది. అయినా నా మీద నాకు గట్టి నమ్మకముంది. ఏదో ఒక రోజున నా కంటూ ఓ రోజొస్తుందం టుంది. 'తుమ్ సా నహీ దేఖా' సినిమాలోని ఒక పాటలో సెక్సీగా కనిపించిన ఆమె 'బోల్డ్' సినిమాలకు భవిష్యత్తులో ఆదరణ వుండదని అభిప్రాయ పడుతుంది. గతంతో పోలిస్తే ఇప్పటికే స్కిన్ – ఫ్లిక్ సినిమాలకు ఆదరణ తగ్గింది. అట్లాంటి సినిమాలకు ఒకప్పుడు మంచి డిమాండ్ వుందనేది నిజం. కానీ జనం మేల్కొం టున్నారు. వాళ్లు అసలు సిసలైన వినోదాన్ని కోరుకుంటున్నా రంటుంది దియా.



'పొలిటికల్‌రౌడీ'లో ఛార్మి

తాయెత్తు మహత్తు

కష్టాలొస్తే నమ్మకాలు పెరుగుతాయి. ప్రస్తుతం ఇద్దరు హీరోయిన్ల విషయంలో ఇది నిజమవుతోంది. 'చంద్రముఖి' చిత్రంతో సూపర్‌స్టార్ రజనీకాంత్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిన నయనతార... ఆ సినిమా హిట్టయ్యాక బిజీ స్టారయ్యింది. అయితే రజనీకాంత్ చిత్రంతో అందరి కళ్లూ

గొడవల్లో నయనతార, త్రిష

నయనతార మీదే పడ్డాయని వాళ్లమ్మ వాపోతుంది. ఇటీవల శింబుతో కలిసి ముద్దు సీన్లో నటించాక ఆ స్టిల్‌ని పోస్టర్లుగా వీధుల్లో అతికించి పబ్లిసిటీ చేయడంతో నయనతార విషయం వీధికెక్కింది. విమర్శలు ఉవ్వెత్తున లేచాయి. కూతురి మీద ఇలా లేనిపోని అపవాదులు వచ్చాయంటూ వాళ్లమ్మ ముందు జాగ్ర త్తగా ఆమె చేతికి మంత్రించిన తాయెత్తు కట్టించింది. ఇదే విధంగా మరో అందాల తార త్రిష కూడా ఈ తాయెత్తు బారిన పడక తప్పలేదు. ఈమె తల్లి కూడా తాయెత్తు ఐడియాని అమల్లో పెట్టింది. బాత్రూమ్ దృశ్యాల స్కాండల్, అర్ధరాత్రి చెన్నై బీచ్

తరువ 15వ పేజీలో

ఐశ్వర్య బలిసింది

సినీ తారలు ఎంత సన్నగా వుంటే అంత అందం. కాస్త బొద్దుగా కనిపిం చారా, ఇక విమర్శలు మొదలు. ఆ విమ ర్శలు వారి సినీ అవకాశాన్ని సైతం ప్రభా వితం చేస్తుంటాయి. ఐశ్వర్యరాయ్ వంటి సౌందర్య రాశికైనా కాస్త లావైతే చిక్కులు తప్పలేదు. సూపర్ హిట్ చిత్రం 'ధూమ్'కి సీక్వెల్‌గా ధూమ్–2ను యశ్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మించ తలపె ట్టింది. ఈ సిని మాలో ఒక ప్రధాన పాత్రకు ఐశ్వర్య ఎంపికయ్యింది. దర్శకుడు ఆదిత్య చోప్రా షూటింగుకు రంగం సిద్ధం చేసుకున్నాడు. సెట్స్ మీదకు వచ్చిన ఐశ్వ ర్యను చూసి ఆశ్చర్యపోయాడు. ఆమె లావెక్కి కనిపించింది. దీంతో అప్పటి కప్పుడు షూటింగ్ క్యాన్సిల్ చేసి బరువు తగ్గడానికి ఐశ్వర్యకు కాస్త గడువిచ్చాడు చోప్రా. అదే ఇంకొకరైతే ఈ పాటికి ఆమెను తీసేసి మరొకర్ని తీసుకొనే వారేమో. కాని ఈ చిత్రంలో ఐష్ సరసన హృతిక్ రోషన్ నటిస్తుండడంతో ఆ ప్రతిపాదన వెనక్కు మళ్లింది.

ఆగిన షూటింగ్

మాదీ బెల్గాం!

కన్నడ నటి లక్ష్మీరాయ్ తెలుగులో శ్రీకాంత్ సరసన ఒళ్లు దాచుకోకుండా కాంచనమాల కేబుల్ టీవి చిత్రంలో నటిం చింది. అయినా తెలుగులో అవకాశాలు రాలేదు. అయినా తన గూర్చి గొప్ప లు చెప్పుకోవడం మానుకోవడం లేదు. మాది బెల్గాం. ఐశ్వర్యరాయ్‌ది బెల్గాం, నేను ఐశ్వర్య కుటుంబానికి చెందిన అమ్మాయినే. నా కళ్లు కాస్త నీలికళ్లు. అందుకే నన్ను ఐశ్వర్య రాయ్‌తో పోల్చుతున్నారు. ఈ పోలికలే గాక ఇంకా ఏమైనా పోలికలు మా మధ్య వున్నాయేమో నాకు తెలియదంటుంది. మిస్ బెల్గాంగా రెండుసార్లు అందాల రాణి టైటిల్ గెల్చుకొన్నాను. తెలుగు హీరోలు

తరువ 15వ పేజీలో

మీనా కేరాఫ్ బెంగుళూరు

ఇప్పుడు మీనా ఏం చేస్తోంది? ఎక్కడుంది? సినిమాల్లో నటిస్తోందా లేదా? ఆమె అభిమానులు వేసుకొంటున్న ప్రశ్న ఇది. తమిళంలో ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తున్నా తెలుగులో మాత్రం దాదాపు కనుమరుగై పోయింది. సరిగ్గా ఈ తరుణంలోనే

కన్నడంలో అవకాశాలు

ఆమెకు ఒక కన్నడ చిత్రంలో అవకాశం వచ్చింది. తమిళంలో చేరన్ కథానాయకునిగా స్వీయ దర్శకత్వంలో రూపొంది జాతీయ పురస్కారం అందుకొన్న 'ఆటోగ్రాఫ్' చిత్రం కన్నడంలో పునర్ని ర్మితమవుతోంది. ఇందులో ఆమె తమిళంలో గోపిక పోషించిన

తరువ 15వ పేజీలో

పేచీలకోరు స్నేహ

కెరీర్ ప్రారంభంలో ఎంతో వినయంగా ప్రవర్తించి... ఆ తర్వాత బిజీ ఆర్టిస్ట్ కాగానే పెడసరంగా ప్రవర్తించేవాళ్లు కొందరుంటారు. ప్రస్తుతం కథానాయిక స్నేహకు అటువంటి చెడ్డపేరే వచ్చింది. ఇటీవల ప్రారంభమైన తమిళ చిత్రం దర్శక,

నిర్మాతల లబోదిబో

నిర్మాతల్ని ఆమె నానా ఇబ్బందులు పెడుతోందని వివాదం రేగింది. ఏబీసిడీ చిత్రంలో స్నేహ కథానాయికగా నటిస్తోంది. మొదట్లో బాగానే షూటింగులకు హాజరైన స్నేహ రెండో షెడ్యూలు షూటింగు నుంచి తన ప్రతాపం చూపనారంభించింది.

తరువ 15వ పేజీలో

అక్రమ సంబంధాల్లేవండీ

తెలుగులో రెండు, తమిళంలో ఒరుకాదలన్ ఒరుకాదవి చిత్రంలో రంభ నటిస్తుంది. తమిళ చిత్ర షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడింది. సినీ పరిశ్రమకు వచ్చి 15ఏళ్లు. ఇంతకాలం నేను నిలబడ డానికి కఠిన కృషే కారణం. హిందీలో కొన్ని చిత్రాల్లో నటించను బొంబాయి వెళ్లాను. నా గూర్చి పత్రికల్లో ఏదేదో వ్రాశారు. గోవింద సంరక్షణలో నేనున్నా నంటున్నారు. గోవిందకు భార్యా పిల్లలు న్నారు. ఈ వార్తల వల్ల నాకు అవకాశాలు

రంభ స్పష్టీకరణ

తగ్గాయి. ఇప్పటికీ నా అందం తరగక పోబట్టే నన్ను యువత అభిమానిస్తున్నారు. రాజకీయాల్లో చేరమంటున్నారు. సౌందర్య రాజకీయాల్లోకి వెళ్లి విమాన ప్రమాదంలో బాధితైన దృశ్యం చూశాక ఆ వైపుకే వెళ్ల కూడదనుకొన్నానని తేల్చి చెప్పింది.

బిజీ అయిన అందగత్తె

కామసూత్ర మోడల్‌గా తన అంగాంగ సౌందర్యంతో వెర్రెత్తించింది అటు మోడలింగ్ రంగంలోనూ ఇటు సినిమా రంగంలోనూ ఆఫర్లు దొరక ఇబ్బడిముబ్బడిగా శ్వేతమీనన్ యమబిజీగా వుంటున్నది. ముంబాయిలో స్థిరపడిన శ్వేత తల్లితం డ్రులు కేరళకు చెందినవారు. హిందీలో ఇష్క్ బంధన్, పృథ్వీ అశోకా, షికారీ, మార్కెట్ లాంటి చిత్రాలు చేసింది శ్వేత. స్టార్ మోడల్‌గా బిజీగా వున్న శ్వేత మోడ లింగ్ రంగానికి, సినిమా రంగానికి చాలా తేడా వుందని, మోడలింగ్ అయితే అనేక ప్రాంతాలు తిరుగుతూ స్నేహితులతో కాల క్షేపం చేస్తూ స్వేచ్ఛగా వుండొచ్చుని సిని మాల్లో అలా సాధ్యం కాదని షెడ్యూళ్ల సంకెళ్లు కట్టి పడవేస్తాయని మిగతా వేళల్లో చిప్స్ తింటూ టీవి చూడటమే పనంటుంది. అవకాశం వచ్చినప్పుడు తన మాతృ భాష అయిన మళయాళంలో చేస్తానంటుంది.

పాపం... లారా!

అందాజ్, ముంబాయి సే ఆయా మేరా దోస్త్ సాధించిన విజయాలతో సెక్స్ బాంబ్‌గా బాలీవుడ్ ప్రేక్షకులను ఒక ఊపు ఊపిన లారాదత్తాకు కష్టకాలం ఆరంభ మయ్యింది. ఇటీవల నటించిన బరదాస్త్, జుర్మ్, ఎలాన్, ఇన్సాన్ వంటి చిత్రాల అప జయంతో లారాను ఇప్పుడందరూ ఫ్లాపుల రాణిగా పిలుస్తున్నారు. తాజాగా విడుదలైన బోనీకపూర్ 'నో ఎంట్రీ' కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఇక ఆమె ఆశలన్నీ త్వరలోనే విడుదల కానున్న 'దోస్తీ' మీదకు మళ్లాయి.

జై ఎన్టీఆర్ జై చంద్రబాబు జై తెలుగుదేశం



శ్రీ పడవల కృష్ణమూర్తి
41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి



స్వర్గీయ ఎన్టీరామారావు | శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు | శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో 41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనవాడు, మంచివాడు, మీ సేవకు ఎల్లవేళలా అందుబాటులో వుండేవాడు

పడవల కృష్ణమూర్తి గారిని

సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించ ప్రార్థన.

తెలుగుదేశం గెలుపు - అభివృద్ధికి మలుపు
ప్రజా సంక్షేమం - అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

పోలింగ్ తేది: 24.09.2005



ఇదే మన ఎన్నికల గుర్తు

41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

Sponsored By Amara Mallikarjuna Rao

వారఫలాలు

తేది 24-9-2005 నుంచి 30-9-2005 వరకు మీనంలో రాహువు; మేషంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో రవి, బుధ, కేతు, గురువులు; 27తేది నుంచి తులలో గురువు, శుక్రుడు; వృషభ, మిథున, కర్కాటక, సింహ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆర్థిక స్థితి బాగుండి ఆదాయం పెరుగుతుంది. కొన్ని విషయాలలో కఠినంగా ప్రవర్తించి ఇతరులను కష్టపెడతారు. ఇంటి, వాహన, యంత్ర రిపేర్లుంటాయి. చేస్తున్న పనులు, ప్రయత్నాలు అనుకూలంగా వుంటాయి. అధికార వర్గం నుంచి సహాయం పొందుతారు. పెండింగ్‌లో వున్న కోర్టు కేసులు రాజీ జరిగేటట్లు చూసుకోవాలి. బిడ్డలు, బంధువర్గం నుంచి మంచి వార్తలు వింటారు. స్థిరాస్తుల క్రయవిక్రయాలు నిర్ణయమవుతాయి. ఉద్యోగ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించి గుర్తింపు పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు సుముఖంగా వుంటాయి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలోని వారికి ఆదాయం బాగుంటుంది. మీరు ప్రయత్నించి చేస్తున్న పనులు మంచి ఫలితాన్నిస్తాయి. శుభ వార్త మీకు అందుతుంది. స్థిరాస్తులు కొనడం, గృహ రిపేర్లు చేయడం జరుగుతుంది. శ్వాసకోశ అనారోగ్య బాధలుంటాయి. ఆరోగ్యం కాపాడుకోవాలి. ఉద్యోగ విషయంలో మంచి గుర్తింపు గౌరవాలుంటాయి. రాజకీయ వైభవ ప్రాబల్యాలు పెరుగుతాయి. పెట్టుబడులు, షేర్లు వల్ల లాభాలుంటాయి. మీ లక్ష్యం పూర్తి అయ్యే దిశలో పనులు నెరవేరుతాయి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వారం మొదట్లో ఆందోళన, కోపం ఎక్కువగా వుంటుంది. శ్రమ ఎక్కువ. ఆర్థికస్థితి బాగుండి ఈ రాశి వారికి ఆదాయం పెరుగుతుంది. ఆర్థికస్థితి పెంచుకోవడానికి వ్యాపార భాగస్వామ్యం, కొత్త ఆదాయ అవకాశాలు లభిస్తాయి. అనుకున్న పనులన్నీ విజయవంతంగా నెరవేరుస్తారు. రాజకీయంగా గుర్తింపు, సమర్థత వుంటుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. ఉదరకోశ అనారోగ్య బాధలుంటాయి. అధికారుల సహకారం, ఆదరణ వుద్యోగులకు బాగుంటాయి. రావలసిన బాకీలు పొందుతారు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ప్రతి పనిలోనూ సరైన నిర్ణయం తీసుకోలేని విధంగా సమస్యాత్మకంగా కనుదుతుంది. వత్తిడికి గురవుతారు. ఇతరులతో అనవసర వాగ్వివాదాలుంటాయి. ఆదాయం తృప్తికరంగా వుంటుంది. ఆరోగ్యం కొద్దిగా లోపిస్తుంది. స్థిరాస్తుల క్రయవిక్రయాలు నిర్ణయమవుతాయి. వ్యాపార, వ్యవసాయ రంగాలలో కొత్త అవకాశాలుంటాయి. షేర్లు, పెట్టుబడి రంగాలు ఆదాయన్నిస్తాయి. ఉద్యోగపరంగా కొద్ది చికాకులున్నా సమర్థవంతంగా నిర్వహిస్తారు. విద్యా ప్రగతి బాగుంటుంది. ఇళ్లు మారటం, ఉద్యోగం మారటం వంటి ప్రయత్నాలు జరుగుతాయి. రాజకీయ వర్గాలకు మంచి వైభవం వుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

అనుకున్న పనులు సంతృప్తికరంగా సాగవు. సన్నిహితులు, సహచరుల వల్ల నష్టపోతారు. వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సభ్యులలో కొద్ది అనారోగ్యం కలుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు, విద్యా ప్రయత్నాలు అనుకూలిస్తాయి. షేర్లు, పెట్టుబడి రంగాలలో లాభాలు ఆర్జిస్తారు. అల్పుల కారణంగా, మీ సన్నిహితులతో మనస్పర్థలు వస్తాయి. ఉద్యోగులకు కార్యభారం ఏర్పడినా గౌరవంగా పనులు నెరవేరుస్తారు. విద్యార్థులకు ఇతర విషయాలపై ఆసక్తి కలిగి వుంటారు. కొత్త ఆర్థిక ప్రయత్నాలకు నిర్ణయాలు జరుగుతాయి. హామీలు, రుణాల విషయంలో జాగ్రత్త అవసరం.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ఉద్యోగ నిర్వహణలో అధికారుల వత్తిడి, అదుపాజ్ఞలు పెరుగుతాయి. కార్య భారం ఎక్కువవుతుంది. ఆదాయంతో పాటు ఖర్చులు కూడా పెరుగుతాయి. వాహనాలు నడిపేటపుడు, యంత్రాలు పనిచేయించేటపుడు జాగ్రత్త అవసరం. గాయాలు తగులుతాయి. భూముల విషయంలో లావాదేవీల వల్ల తగాదాలు రావచ్చు. రాజకీయ వర్గాలకు విజయావకాశాలుంటాయి. చిన్న విషయానికి కూడా ఆందోళన ఎక్కువ. కొత్త వ్యాపార అవకాశాలు, పెట్టుబడులలో మంచి లాభాలుంటాయి. అధికారిక ప్రయాణాలు, శుభకార్య ప్రయత్నాలు కలిసి వస్తాయి.

పంచాంగం

సెప్టెంబరు తిథులు

భాద్రపద బహుళ

24	శని సప్తమి	రా.1.30గం.లవరకు
25	ఆది అష్టమి	రా.2.42గం.ల వరకు
26	సోమ నవమి	రా.4.10గం.ల వరకు
27	మంగళ దశమి	పూర్తిగా
28	బుధ ఏకాదశి	పూర్తిగా
29	గురు ఏకాదశి	ఉ.8.00గం.ల వరకు
30	శుక్ర ద్వాదశి	ఉ.10.00గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

ఖర్చులు పెరుగుతాయి. అనవసర ఖర్చులుండి బాధపడుతారు. ఆశించిన రాబడి వుండదు. వృత్తి, వ్యాపారాలలో అవకాశాలు కూడా చేజారిపోతాయి. బంధువర్గంలో మిత్రులతో అభిప్రాయ భేదాలుంటాయి. ఉద్యోగ నిర్వహణలో సమస్యలు వస్తాయి. అయినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ప్రయాణాల వల్ల లాభం పొందుతారు. గృహ నిర్మాణ, గృహ రిపేర్ల ఆలోచనలు ఏర్పడతాయి. కోర్టు వ్యవహారాల్లో మరింత జాగ్రత్త అవసరం. శరీరానికి గాయాలు తగులుతాయి. విద్యార్థులకు చదువుపై శ్రద్ధ పెరుగుతుంది. స్వల్పంగా ఆరోగ్య లోపముంటుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అనుకున్న ప్రతి పని వెనక్కు పోతుంది. విసుగు, కోపం ఎక్కువగా వుంటుంది. ఆదాయం, ఖర్చు సమానంగా వుంటాయి. క్రయవిక్రయాలలో, పెట్టుబడులలో నిశ్చిత అభిప్రాయం వుండదు. అధికారిక కార్యక్రమాలను సమర్థవంతంగా నెరవేర్చుతారు. అయితే ఇతరులతో కొద్దిపాటి ఘర్షణ వుంటుంది. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. ఉద్యోగ ప్రయత్నాలు, స్థానమార్పులు ఫలించక పోవచ్చు. రావలసిన బాకీలు నిలబడి పోతాయి. అప్పుల కొరకు మీ ప్రయత్నాలు కొంత మేరకు సఫలం అవుతాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. రాజకీయంగా ప్రయోజనం పొందుతారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఈ రాశి వారికి ఆర్థిక స్థితి బాగుంటుంది. స్థిరాస్తుల సంపాదనకై ప్రయత్నాలు జరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి వుంటుంది. పెట్టుబడులు, షేర్ల వల్ల లాభాలు పొందుతారు. దూర ప్రయాణాలుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలు, అధికార యంత్రాంగం వల్ల పనులు జరుగుతాయి. ఉదరకోశ రుగ్మతలు ఏర్పడతాయి. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. అనుకున్న పనులలో విజయం సాధిస్తారు. శుభకార్య ప్రయత్నాలు జరుగుతాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. కోర్టు వ్యవహారాలు, రుణాల వ్యవహారాలు రాజీ అవుతాయి. ఉద్యోగులకు శ్రమ పెరిగినా గుర్తింపు గౌరవాలుంటాయి.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

వ్యాపార రంగంలోగాని, ఆర్థిక రంగంలోగాని వృద్ధి చెందడానికి కొన్ని మంచి నిర్ణయాలు తీసుకొంటారు. ఈ రాశి వారికి ఆదాయం, వ్యయం సమానంగా వుంటాయి. స్థలాలు, ఇళ్లు వంటివికొనే ప్రయత్నాలు జరుగుతాయి. గతంలో జరిగిన వ్యవహారాల కారణంగా సహచరులతో, బంధువులతో వివాదాలు వస్తాయి. శుభకార్య ప్రయత్నాలు ప్రారంభించడానికి తగిన సమయం. ఉద్యోగపరంగా బాధ్యతలు కష్టంగా వుంటాయి. ఉద్యోగ మార్పు, రుణాలకై ప్రయత్నాలు జరుగుతాయి. విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలోని వారికి ఆర్థిక స్థితి మందకొడిగా వుంటుంది. రాబడి గత వారం కంటే తగ్గుతుంది. మీ పనులన్నీ డబ్బుతో జరగవలసిందే. అందుచేత అనవసర ఖర్చు ఎక్కువగా వుంటుంది. కోర్టు వ్యవహారాలు, భూవ్యవహారాలు మీకు వ్యతిరేకంగా వుండబోతాయి. బంధువర్గంలో స్వల్పంగా విరోధాలు కలుగుతాయి. కందరాలు, నరాలకు సంబంధించిన బాధలు పడతారు. షేర్లు, స్థిరాస్తుల నుంచి ఆదాయం బాగుంటుంది. ఉద్యోగ నిర్వహణలో సమస్యలు రాకుండా సర్దుబాటు చేసుకోవాలి. వారాంతం నుంచి మీ సమస్యలలో మార్పులు వచ్చి అనుకూలంగా మారుతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ రాశి వారికి ఆర్థికంగా బాగుంటుంది. మీ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు లాభాల బాటలో సాగుతాయి. అనుకున్న పనులన్నీ ముందుకు సాగుతాయి. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్య బాధలుంటాయి. అధికార వర్గాలతో మంచి సన్నిహితం ఏర్పడుతుంది. విధి నిర్వహణలో పనులభారం పెరుగుతుంది. అప్పుడప్పుడు అనవసర వత్తిడులు పడతారు. పెట్టుబడులు పెట్టినవాటి నుంచి లాభాలు అందుకుంటారు. విద్యార్థులు మంచి కృషి చేస్తూ చదువు కొనసాగిస్తారు. రాజకీయం, ఉద్యోగ రంగాలలో మీదే విజయం అవుతుంది. కొత్త వ్యాపార అవకాశాలు రావటం జరుగుతుంది.

పసుపు పారాణి

మొదటి పేజీ కొరవ

పేచీ వుండేది కాదు. కానీ, అక్కడ నామకార్థం కాంగ్రెస్ అభ్యర్థులను నిలిపి, వారిని ఓడించమని తన మనుషులను పురమాయించడం ఎంత ఆత్మహత్యా సదృశ్యం? కాంగ్రెస్ టిక్కెట్లు రాక తిరుగుబాటు అభ్యర్థులు రంగంలోకి దిగి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయావకాశాలు క్షీణింప జేస్తున్న స్థానాలు మరొక డజను వరకు వున్నాయి. 2, 17, 22, 26, 27, 29, 30, 39, 44, 45, 49 డివిజన్లలో కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారకులౌతున్నారు. అంటే దాదాపు 12 స్థానాలలో కాంగ్రెస్ తన నెత్తిన తానే మట్టి చల్లుకుంటున్నది; ఎంత వుధృతమైన అనుకూల గాలులు తోలినా సిపిఎంకు ఐదు స్థానాలకు మించి రావన్న నిజం ఎమ్మెల్యేకి తెలుసు. కానీ ఎవరితో సంప్రదించకుండా, ఎవరి సలహాపడకుండా ఏకంగా 13 స్థానాలు ఇచ్చి వచ్చేశాడు. అంటే అక్కడ 8 స్థానాలు తనకు తెలిసే పోగొట్టాడన్నమాట. ఈ 8 స్థానాలు, రెబల్ అభ్యర్థులున్న 12 స్థానాలు, ఎమ్మెల్యే స్వయంగా స్వతంత్రులను నిలబెట్టి కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నిస్తున్న మూడు స్థానాలు కలిపితే 22 అవుతాయి. 50 డివిజన్లలో ఇరవై రెండింటిని తెలిసి తెలిసీ పోగొట్టుకున్న తర్వాత ఇక కాంగ్రెస్ గెలుపు అవకాశాలు ఎట్లా మిగులుతాయి? టిక్కెట్ల పంపకంలో కొంత సంయమనం పాటించి, అందరినీ కలుపుకపోయి, ప్రజలలో వున్న వాస్తవ పరిస్థితులను సరిగ్గా అంచనా కట్టి, అందుకనుగుణమైన రాజకీయ వ్యూహంతో ఎన్నికలకు సిద్ధమై వుంటే ఈ పరిస్థితి ఏర్పడి వుండేది కాదు. అదేమీ లేకుండా ఒంటిత్తు పోకడతో వెళ్లినందువల్లనే కాంగ్రెస్ పార్టీ నెల్లూరులో ఓటమి పరాభవం చవిచూడవలసి వస్తుందన్నది మా అభిప్రాయం. గెలుపుకు కావలసిన 23 స్థానాల సంగతి దేముడెరుగు; అందులో సగం కూడా దక్కక పోయినా ఆశ్చర్యం లేదు. కాంగ్రెస్ కార్పొరేటర్ల సంఖ్య 10 నుంచి 12 లోపలకు పరిమితం అవుతుందన్నది మా అంచనా.

తెలుగుదేశం పార్టీ సరైన అభ్యర్థులను నిలబెట్టలేక పోయిందని, వారి ప్రచారం కూడా అస్తవ్యస్తంగా వుందని అందువల్ల వారు తమతో పోటీ పడడం అసాధ్యం అని ఒక అభిప్రాయం వుంది కాంగ్రెస్ వాదులలో. అది తప్పుడు అభిప్రాయం. నిజం చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ ఎంతో పకడ్బందీగా ఈ ఎన్నికలకు సమాయత్తం అయిందనడం నిజం. ఒకటి, రెండు చోట్ల సరైన అభ్యర్థులు దొరకని మాట నిజమే. అట్లని మొత్తం నగరంలో వారు చతికిలబడి పోయారు అనుకోవడం పొరపాటు. పార్టీ లోపల అసమ్మతి లేకుండా, నగరంలో వున్న అందరు తెలుగు నేతలను నయానో, భయానో ఒప్పించుకుని, నచ్చ చెప్పుకుని, అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. ఎవరు సిఫార్సు చేసిన అభ్యర్థుల బాధ్యత వారే స్వీకరించే ఏర్పాటు చేశారు. దీనివల్ల తెలుగుదేశం పార్టీకి తిరుగుబాటు బెడద లేకుండా పోయింది; ఒకరిని ఒకరు వెన్నుపోట్లు పొడుచుకునే కోపతాపాలు లేకుండా పోయాయి. అందరూ కలిసి కట్టుగా కాకపోయినా, ఎవరిపాటికి వారు శక్తి వంచన లేకుండా పని చేసుకుంటున్నారు. పరిస్థితి వారికి అనుకూలం కావడానికి అదీ ఒక కారణమే అనవచ్చు.

ఏదైనా విచిత్రం జరిగితే తప్ప నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగుదేశం గాలి వీస్తున్నదన్న మా అంచనా మారే సూచనలు ఎంతమాత్రం లేవు.

జనవాణి

3వ పేజీ కొరవ

రాష్ట్ర విభజన వద్దు

తెలంగాణా రాష్ట్ర సమితి నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర విభజన భజన మంత్రం పఠించడం దారుణం. కేంద్రమంత్రులుగా వుంటూ చంద్రశేఖర రావు, నరేంద్ర అదుపు తప్పి రౌడీల్లా మాట్లాడడం సబబుగా లేదు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలు కలిసి వుంటేనే అభివృద్ధి సాధ్యం. తెలంగాణా ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి, కోస్తాలో గ్యాసు నిక్షేపాలు, రాయలసీమలో మార్బుల్, సున్నం, సిమెంటు ఉత్పత్తులు లభిస్తాయి. వాస్తవం పరికిస్తే రాయలసీమే రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతం. తెరాస నాయకులు ఇపుటికైనా తమ దుందుడుకు చర్యలు మానుకొని అహింసా పద్ధతుల్లో నడవడం వుత్తమం.

నెల్లూరు — పి.సుధీర్

ఖైదీలకు హక్కులు లేవా?

నెల్లూరు కేంద్ర కారాగారంలో ఖైదీలు నిరాహారదీక్ష చేశారన్న వార్త చదివాను. ఖైదీలు సాటి మనుషులే. వారికి ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది. కారాగారాలను న్యాయాధికారులు, వైద్యులు, సమాజ సేవకులు తరచూ దర్శించి ఖైదీల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవాలి. అనారోగ్య పీడితులైన ఖైదీలకు తగిన వైద్య సహాయం సకాలంలో అందించాలి. ఈ విషయంలో లోక్‌సత్తా వంటి సేవా సంస్థలు చొరవ తీసుకోవాలి.

హైదరాబాద్ — ప్రొ॥నాగరాజారావు

CAR ZONE
మీ కార్లకు కావల్సిన A to Z ఎక్సట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సహా మీకు ధరలో లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-2316351
e-mail: svsmarriagelinks@yahoo.com

రాత తెలియని నేతలు

4వ పేజీ కొరవ

సీపీఎం అభ్యర్థి మాదాల వెంకటేశ్వర్లు ఎమ్మెస్సీ చదివిన వ్యక్తి.

26 డివిజన్ దేశం అభ్యర్థి జ్యోతి టెన్త్, కాంగ్రెస్ అభ్యర్థి సుభాషణమ్మ ఐదో తరగతి వరకు చదివారు. 27 డివిజన్‌లో పోటీలో వున్న అభ్యర్థులు పెంచలరెడ్డి ఇంటర్, రాజేష్ టెన్త్, రాఘవరెడ్డి ఎస్ఎస్ఎల్సీ చదవగా శ్రీధర్ రెడ్డి తాను చదివిన చదువును గూర్చి వివరాలు డిక్లరేషన్‌లో తెలియజేయలేదు. 28 డివిజన్‌లో కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి తరపున పోటీ చేస్తున్న జ్యోతి, మంజుల, జీవరత్నమ్మలు పట్టభద్రులు కావడం విశేషంగా చెప్పుకోవచ్చు. 29 డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి అంకమ్మ తొమ్మిదో తరగతి, సిపిఎం షంషాద్ ఐదవ తరగతి, ఇండిపెండెంట్ సుగుణమ్మ టెన్త్ వరకు చదివారు. 30 డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి శైలేంద్రబాబు డిగ్రీ, కాంగ్రెస్ అభ్యర్థి స్వర్ణా వెంకయ్య టెన్త్, బిజెపి అభ్యర్థి శశిధర్ ఎంఏ చదివారు.

31 డివిజన్‌లో దేశం అభ్యర్థిని సుజాత, కాంగ్రెస్ అభ్యర్థిని షాలినిలు చదువులేని వారు. 32 డివిజన్‌లో దేశం అభ్యర్థి రవికుమార్, కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రెడ్డి టెన్త్ వరకు చదివారు. 34 డివిజన్‌లో దేశం అభ్యర్థి నూనె మల్లి, కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు చదువులేని వాళ్లే. 35 డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పిండి సురేష్ ఇంటర్ వరకు చదవగా, టిడిపి అభ్యర్థి శేఖర్ అసలేమీ చదవలేదు. 36 డివిజన్‌లో దేశం అభ్యర్థి మెట్టు సురేష్ చదువులేని వ్యక్తి. ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి చాట్ల నరసింహారావు బికాం బిఎల్ చదివారు. 37 డివిజన్‌లో టిడిపి అభ్యర్థి రూప్‌కుమార్ చదువులేని వ్యక్తి, కాంగ్రెస్ అభ్యర్థి సాయిలక్ష్మణ్ టెన్త్ వరకు చదివిన వ్యక్తి. 38 డివిజన్‌లో దేశం అభ్యర్థి మంజుల డిగ్రీ వరకు చదవగా, కాంగ్రెస్ అభ్యర్థి శైలజ తన చదువును స్పష్టం చేయలేదు. బిజెపి అభ్యర్థిని సుభాషిణి మాత్రం డిసిఎఫ్‌టి చదివారు. 39 డివిజన్‌లో పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి నజీమా ఇంటర్ ఫెయిల్, కాంగ్రెస్ అభ్యర్థి సల్మా, ఇండిపెండెంట్ జరీలాసుల్తానాలు మాత్రం పోస్ట్ గ్రాడ్యుయేట్స్. 40 డివిజన్‌లో టిడిపి అభ్యర్థి జనార్దనాచారి, కాంగ్రెస్ అభ్యర్థి పుట్టా రామకృష్ణారెడ్డిలు టెన్త్ వరకు చదివిన వ్యక్తులు.

41 డివిజన్‌లో దేశం అభ్యర్థి కృష్ణ మూర్తి ఆరవ తరగతి, ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఆనం జయకుమార్‌రెడ్డి ఎంబిఏ వరకు చదివారు. 42 డివిజన్ దేశం అభ్యర్థి ధర్మవరపు సుబ్బారావు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసులు టెన్త్ వరకే చదివారు. 43 డివిజన్ దేశం అభ్యర్థి మున్వర్, కాంగ్రెస్ అభ్యర్థి ఆసిఫ్ పదవ తరగతి వరకు చదువుకొన్న వారు. 44 డివిజన్‌లో హోరాహోరీ పోటీలో వున్న కాంగ్రెస్ అభ్యర్థి మౌలా, ఇండిపెండెంట్లు సందాని, మార్కెట్ నాగేశ్వరరావు పదవ తరగతిలోపు చదువుకొన్న వారు. 45 డివిజన్‌లో దేశం అభ్యర్థి చర ఫిఫ్త్, కాంగ్రెస్ అభ్యర్థి షఫీ ఎనిమిదో తరగతి, ఇండిపెండెంట్ పదవల సుధాకర్ టెన్త్ వరకు చదువుకొన్నారు. 46 డివిజన్ దేశం అభ్యర్థి సుధీర్ ఇంజనీరింగ్ పట్టభద్రుడు. సిపిఎం అభ్యర్థి చంద్రారెడ్డి ఇంటర్ వరకు చదివారు. 47 డివిజన్ దేశం అభ్యర్థి శ్రీనివాసులు ఇంటర్, కాంగ్రెస్ అభ్యర్థి నరేంద్ర లా, బిజెపి అభ్యర్థి కప్పెర శ్రీనివాసులు ఇంటర్ వరకు చదువుకొన్నారు. 48 డివిజన్ దేశం అభ్యర్థి ధారా మరియమ్మ ఎస్ఎస్ఎల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి అరవ శారద బికామ్ వరకు చదివారు. 49 డివిజన్‌లో దేశం అభ్యర్థి బాషకు చదువులేదు, సిపిఎం అభ్యర్థి చాంద్‌బాష 8వ తరగతి, ఇండిపెండెంట్ ఫయాజ్ టెన్త్ వరకు చదివారు. 50 డివిజన్‌లో దేశం అభ్యర్థి సుబ్బయ్యకు చదువులేదు. సిపిఎం అభ్యర్థి తొమ్మిదో తరగతి వరకు చదివారు. పోటీ దారుల్లో కొందరు మినహా మెజార్టీ శాతం పెద్ద చదువులేనివారే. వీరికి రాజకీయ పార్టీలు డబ్బు, దస్కం, కండబలం, గుణంకన్నా కులాన్ని పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు ఇచ్చాయి. పాపం ప్రజలకు వీరిలో ఎవర్నో ఒకర్ని ఎన్నుకోక తప్పడం లేదు.

ఐశ్వర్య

13వ పేజీ కొరవ

కొత్త హీరోయిన్లతో రిజర్వుగా వుంటారని విన్నాను. కాని శ్రీకాంత్ అలాకాదు. స్నేహ శీలి, త్వరగా కలిసిపోయే తత్వమని వసపిట్టలా చెప్పింది.

మీనా

13వ పేజీ కొరవ

పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రానికి 'మై ఆటోగ్రాఫ్' అనే పేరు నిర్ణయించారు. కన్నడ చిత్ర రంగంలో ముందంజలో వున్న నటుడు సుదీప్ ఇందులో హీరోగా నటిస్తున్నాడు. అంతేకాదు, తొలిసారిగా ఈ చిత్రంతో దర్శకునిగా కూడా మారుతున్నాడు. అయితే ఈ చిత్రం తమిళంలో ఆడినంత బాగా తెలుగులో ఆడలేదు. కథా నాయకుడ్ని ఉత్తేజ పరిచే పాత్రలో నటించే మీనాకు ఈ చిత్రం విజయం సాధిస్తే కొన్నాళ్లు కన్నడంలో కూడా కొనసాగే అవకాశం వస్తుందని పరిశీలకుల అభిప్రాయం. టీనేజ్ అమ్మాయిల జోరు వుడుతంగా వున్న వెండితెరపై మీనా చేస్తున్న ఆటోగ్రాఫ్ ప్రేక్షకుల హృదయాలపై ఎంత వరకూ చెరిగిపోకుండా వుంటుందో మరి.

తాయెత్తు

13వ పేజీ కొరవ

రోడ్డులో కారాపి చేసిన హంగామా ఇవన్నీ ఆమెను రచ్చకీడ్చాయి. దీంతో వాళ్లమ్మ భయపడి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా మళయాళ జ్యోతిషుని సలహాతో తాయెత్తు తెప్పించి మరీ కట్టించిందట. ఇకనైనా ఈ తారలిద్దరూ ఎలాంటి మానసిక సంఘర్షణ లేకుండా హాయిగా వుంటారేమో చూడాలి.

స్నేహ

13వ పేజీ కొరవ

కాస్ట్యూమ్స్ నుంచి అన్ని విషయాల్లో ఆమె దర్శక, నిర్మాతలను తెగ ఇబ్బంది పెట్టేస్తోందని సమాచారం. ఈ సినిమా షూటింగ్ ఊటీలో జరుగుతుంటే ఏసి కారు పంపలేనని చెప్పిన ప్రొడక్షన్ మేనేజర్‌పై తిట్ల వర్షం కురిపించిందట. కుంభకోణంలో ప్లాన్ చేసిన తర్వాతి షెడ్యూల్‌లో పాల్గొననుట్రైనులో ఏసీ కోచ్ బుక్ చేస్తే ఏసీ వ్యాన్ కావాలందట. నిర్మాత గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో మొత్తం మీద షూటింగ్‌కు హాజరైనా, ఆద్యంతం చికాకు పెట్టిన విషయం చెన్నైలో కోడై కూస్తుంది.



నెల్లూరు కార్పొరేషన్ 18వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి పొట్టూరి సంపత్‌రాజు

కావలి రాజకీయం

11వ పేజీ కొరవ

31 వార్డు (జనరల్ మహిళ)

మొదటి నుంచి కాంగ్రెస్ వార్డు. స్థానికంగా పలుకుబడి గల వ్యక్తులకు దేశం టిక్కెట్ ఇవ్వడంతో పరిస్థితి మారింది. దేశం ఇక్కడ విజయం సాధించవచ్చు.

32 వార్డు (బిసి జనరల్)

సిట్టింగ్ దేశం అభ్యర్థి ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరుచుకున్నా, వ్యతిరేకత వెన్నాడుతుంది. కాంగ్రెస్ విజయం సాధించవచ్చు.

33వార్డు (ఎస్‌టి మహిళ)

వంటేరు చక్రం తిప్పే అవకాశం వున్న వార్డు ఇది. ఆయన అభ్యర్థిని మాధవి సైతం గెలుపు ధీమాతో వున్నారు. ప్రచారం ప్రారంభం నుంచి ఇదే పరిస్థితి.

34వార్డు (బిసి జనరల్)

కాంగ్రెస్ ఛేర్మన్ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు రంగంలోకి దిగిన వార్డు ఇది. స్వంత బంధుగణంలోనే 200 పైగా ఓట్లున్నాయి. నోటిదురుసు, స్వార్థపరుడు అని పేరు పడినప్పటికీ విజయం తథ్యం.

35వార్డు (బిసి జనరల్)


కాపులకు ప్రధాన పార్టీలు టిక్కెట్లు ఇచ్చాయి. బంధుత్వాలతో కాంగ్రెస్ అభ్యర్థి గెలవవచ్చు.

36వార్డు (బిసి జనరల్)

రిటైరు టీచరు రమణయ్య, యువ న్యాయవాదికి మధ్య పోటీ. పైగా దేశం న్యాయవాది పి.శ్రీనివాసులు ఛేర్మన్ రేసులో వున్నారు. యువత, వుద్యోగుల మొగ్గు ఇతని వైపు వుంది.

37వార్డు (బిసి జనరల్)

వంటేరు అభ్యర్థికి, దేశం అభ్యర్థికి పోటీ. 1వార్డులోని స్త్రీ ఓటర్లు ఇక్కడ ఓటర్లుగా వున్నారు. దీనితో వార్డు పరిస్థితి రసవత్తరంగా వుంది. 1వార్డు, 37వార్డులలో వంటేరు అభ్యర్థుల హడావుడి ఎక్కువగా వుంది. దీనివల్ల ఇక్కడ వంటేరు అభ్యర్థి విజయలక్ష్మి గెలిచే అవకాశాలున్నాయి.



కళ్ళజోడు గుర్తుకే మన ఓటు

మా సోదరుడు, మనవాడు మంచివాడు యువకుడు అయిన
మేకల నరేంద్రరెడ్డి గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి
సేవచేసి బడా నాయకుల అంతర్గత విభేదాల కారణంగా టిక్కెట్టు
కోల్పోయి మిత్రులు, శ్రేయోభిలాషులు. పేద ప్రజల కోరిక మేరకు
23వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న
మేకల నరేంద్రరెడ్డి గారి కళ్ళజోడు గుర్తుపై
మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించ ప్రార్థన.

మేకల నరేంద్రరెడ్డి గారు
23వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి

ఎ.వి.రమణ & బ్రదర్స్ - కె.తిరుపతిరెడ్డి - ఎ.వెంకటేశ్వర్లు (D.R.)
పట్నం హజరత్తయ్య - పాలవల్లి శంకర్‌రెడ్డి
మరియు కళ్యాణి నగర్ మిత్రమండలి



శ్రీమతి బుర్లా మాధురి
17వ డివిజన్ సిపిఎం పార్టీ అభ్యర్థి

మాధురిని గెలిపిద్దాం - డివిజన్ రూపు రేఖలు మారుద్దాం!


హరనాథపురం, కొండాయపాళెంలలో సమస్యలెన్నో కొలువు దీరి వున్నాయి
వీటి పరిష్కారానికి ధృడ దీక్షాదారులవసరం
శ్రీమతి బుర్లా మాధురి గారు
సమస్యల పరిష్కారమే ధ్యేయంగా
నెల్లూరు కార్పొరేషన్ 17వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్నారు.
ఆమెను గెలిపిద్దాం - ప్రగతికి రాచబాట వేద్దాం

ఇదే మన ఎన్నికల గుర్తు

17వ డివిజన్ సిపిఎం, కాంగ్రెస్
కార్యకర్తలు మరియు అభిమానులు

పోలింగ్ తేది:
24.09.2005

ఖాజావలికి జయీభవ! విజయీభవ!!



షేక్ ఖాజావలి
13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



స్వర్గీయ ఇందిరాగాంధీ




డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీ ఆనం ప్రభాకరరెడ్డి
ఎమ్మెల్యే సర్వేపల్లి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే నెల్లూరు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే రాపూరు

ప్రజా సమస్యలతోనే **ఖాజావలి** నిరంతర సమరం -

సర్వజన సంక్షేమమే ఆయన ఏకైక నినాదం

15ఏళ్లుగా బాలాజీనగర్‌తో అనుబంధం -

అదే **షేక్ ఖాజావలి** గెలుపుకు సోపానం

ఖాజావలితో కలసి నడుద్దాం -

కాంగ్రెస్‌కు విజయదరహాసం చేకూర్చుదాం

13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలు మరియు అభిమానులు




పోలింగ్ తేది:
24.09.2005

'కావలి ప్రజాసమితి'

మీ కోసమే పుట్టింది - మీ సేవకై వస్తోంది

ఆదరించండి - ఆశీర్వదించండి.



మీ

వంటేరు వేణుగోపాలరెడ్డి
కన్వీనర్, కావలి ప్రజాసమితి

అభివృద్ధే ఆశయంగా...!

కావలిని కనకపట్టణంగా తీర్చిదిద్దడానికి
మీ ముందుకు వస్తున్న 'కావలి ప్రజాసమితి' బలపరిచిన
దిగువ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి.



1వ వార్డు
షేక్ కరిముల్లా



2వ వార్డు
ఉప్పాల వెంకయ్య



3వ వార్డు
పూనూరు మాధవి



4వ వార్డు
మద్దూరి రాధ



6వ వార్డు
మంచికలపాటి రవీంద్రబాబు



10వ వార్డు
బొడ్డు కొండమ్మ



11వ వార్డు
ఆత్మకూరి బ్రహ్మయ్య



12వ వార్డు
అక్కిరగుంట విజయకుమారి



16వ వార్డు
దువ్వూరు బాలకృష్ణారెడ్డి



18వ వార్డు
వి.రాజశేఖర రెడ్డి



20వ వార్డు
పఠాన్ సయ్యద్ హుస్సేనా బేగం



22వ వార్డు
దేవిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి



23వ వార్డు
చేబర్ల లక్ష్మి



33వ వార్డు
రావూరు మాధవి



37వ వార్డు
కుట్టుబోయిన విజయలక్ష్మి

పోలింగ్ తేది:
24.09.2005

Sponsored by Kavali Praja Samithi

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.